




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 320 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 25 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :320 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 25 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో
# క్యూపీఐఏఐ భాగస్వామ్యం...

- సీఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ భేటీ
- అమరావతిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు
- ముందుకువచ్చిన క్యూపీఐఏఐ



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా ఏపీ ప్రభుత్వంతో చేయి కలుపుతోంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపీఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపీఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు.

### వివిధ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ సేవలు

రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరిస్తుందని భావిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే వివరాలు 2లో..

## దేశంలోనే అత్యుత్తమంగా
# మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

- మంగళగిరిలో టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4 వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష



పెన్ పవర్ డెస్క్: దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో వివరాలు 2లో..

## ఈ నెల 26 నుంచి సింగపూర్ లో
# సీఎం చంద్రబాబు పర్యటన

- 6 రోజుల పాటు సింగపూర్ లో పర్యటించనున్న చంద్రబాబు
- కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు రెండో విదేశీ పర్యటన
- బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ లో పర్యటించ నున్నారు. ఈ నెల 26 నుంచి 31వ తేదీ వరకు 6 రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటించి దిగ్గజ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం... రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. వివరాలు 2లో..

## ఇలాంటి సినిమాలకా మీరు సాయం చేసేది?:
# చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై సీపీఐ నారాయణ ఫైర్



- ఆర్.నారాయణమూర్తిని చూసి చంద్రబాబు, రేవంత్ సిగ్గుపడాలన్న నారాయణ
- నారాయణమూర్తి సందేశాత్మక చిత్రాలు తీస్తాడని వెల్లడి
- అలాంటి చిత్రాలకు మాత్రం రాయితీ ఇవ్వరని విమర్శలు
- ఎర్రచందనం, బ్లాక్ మనీ, క్రైమ్ ను ప్రోత్సహించే చిత్రాలకు రాయితీ ఇస్తారని ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తిని చూసి ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగ్గుతో తలవంచుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "నారాయణమూర్తి 'యూనివర్సిటీ' అనే సినిమా తీశాడు. అందులో ప్రశ్నా పత్రాల లీకేజి వివరాలు 2లో..

# ఎయిరిండియాకు డీజీసీఏ నాలుగు షోకాజ్ నోటీసులు

- విమానాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై కఠినంగా వ్యవహరిస్తోన్న డీజీసీఏ
- ఇందులో భాగంగా ఎయిరిండియాకు నాలుగు నోటీసులు
- గత ఆరు నెలల కాలంలో తొమ్మిది నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించిన పౌరవిమానయాన శాఖ



పెన్ పవర్ డెస్క్:విమాన ప్రయాణాల్లో భద్రత, సిబ్బంది వ్యవహారాలపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. అహ్మదాబాద్‌లో ఎయిరిం డియా విమాన ప్రమాదం జరిగిన అనంతరం డీజీసీఏ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఎయిరిండి యాకు తా జాగా నాలుగు నోటీసులు జారీ చేసింది.క్యాబిన్ సిబ్బంది విశ్రాంతి, శిక్షణ నిబంధనలు, నిర్వహణ కార్యకలాపాలకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగినట్లు ఎయిరిండియా అంగీకరించినట్లు సమాచారం. వివరాలు 2లో..

## భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం...
# సంతకాలు చేసిన ఇరుదేశాలు

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పరిణామం
- మోదీ, కీర్ స్టార్మర్ సమక్షంలో సంతకాలు చేసిన వాణిజ్య శాఖల మంత్రులు
- ఇరు దేశాల మధ్య 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనా



పెన్ పవర్ డెస్క్:భారత్, బ్రిటన్ దేశాలు చారిత్రాత్మక ఒప్పం దంపై సంతకాలు చేశాయి. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబం ధించి ఈ కీలక పరిణామం చోటు చేసుకుం ది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సమక్షంలో ఇరుదేశాల వాణిజ్య శాఖ మంత్రులు ఈ ఒప్పందాలపై సంతకాలు చేశారు. వివరాలు 2లో..

## బంగాళాఖాతంలో అల్పపీడనం...
# మరింత బలపడే అవకాశం

- ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం
- రాగల 24 గంటల్లో మరింత బలపడుతుందన్న ఐఎండీ అమరావతి విభాగం
- ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ



పెన్ పవర్ డెస్క్:ఉత్తర బంగాళాఖాతంలో ఈ ఉదయం అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) అమరావతి విభాగం వెల్లడించింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని తెలిపింది. రాగల 24 గంటల్లో వివరాలు 2లో..


"అది 'Engineering' అయినా, 'B.Sc. Degree' అయినా, మా అబ్బాయికి కావలసింది 'Campus Drive'లో 'ఉద్యోగం'"
ఇదే ప్రతి తల్లి , తండ్రి కోరిక, ఆకాంక్ష...

ఇంజనీరింగ్ కంటే ఒక సంవత్సరం ముందుగానే, అంటే 3 సంవత్సరాలకే...
5వ సెమిస్టర్‌లో ఉండగానే, 6వ సెమిస్టర్ రాకుండానే ఉద్యోగాలు అందిస్తున్న సంస్థ...

ఒక్క విద్యాసంవత్సరం (2024-25)లోనే అత్యధిక
37 MNC కంపెనీలచేత Campus Drives నిర్వహించిన సంస్థ...

ఈ విద్యాసం॥లో ఇప్పటివరకు రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే అత్యధికంగా 92% విద్యార్థులకు
15120+ PLACEMENTS సాధించిన సంస్థ...

ENLIGHTENS THE NESCIENCE
ఆదిత్య డిగ్రీ కాలేజి

OUR BEST PACKAGES & PLACEMENTS

| | | | | | |
|---|---|---|---|---|---|
| TCS | - 1954 | EY (Ernst & Young) | Rs. 13.50 Lakhs | BHANZU | Rs. 7.00 Lakhs |
| WIPRO | - 1689 | IMPERIAL | Rs. 12.50 Lakhs | FRACTAL | Rs. 6.50 Lakhs |
| INFOSYS IT | - 586 | INTELLIPAAT | Rs. 09.00 Lakhs | TEACHNOOK | Rs. 6.00 Lakhs |
| LTIMINDTREE | - 215 | ACMEGRADE | Rs. 08.50 Lakhs | ZOLOSTAYS | Rs. 6.00 Lakhs |
| DELOITTE | - 170 | MYCAPTAIN | Rs. 08.30 Lakhs | EDUHOLIC | Rs. 5.50 Lakhs |
| ACCENTURE | - 147 | EDU-VERSITY | Rs. 8.00 Lakhs | MILEKAL | Rs. 5.10 Lakhs |

ఉద్యోగాలు సాధించిన ప్రతి విద్యార్థి వివరములు కాలేజి వెబ్‌సైట్ (www.aditya.ac.in/degree) లో పూర్తిగా ఇవ్వబడ్డాయి.

New Courses @ ADITYA
B.Sc. ✦ COMPUTER SCIENCE ✦ DATA SCIENCE ✦ ARTIFICIAL INTELLIGENCE ✦ ANIMATION ✦ FISHERIES ✦ B.COM (C.A.)
BCA ✦ GENERAL ✦ DATA SCIENCE
BBA ✦ GENERAL ✦ BUSINESS ANALYTICS ✦ DIGITAL MARKETING

డిగ్రీ మొదటి సం॥లో జాయినైన విద్యార్థులకు ఆన్‌లైన్ CRT క్లాసులు (అర్థమెటిక్ & రీజనింగ్) మరియు Pearson MePro ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ క్లాసులు ప్రారంభమైనవి.

మొదటి సంవత్సరం, మొదటిరోజు నుండి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం 'ఆదిత్య' ప్రత్యేకత
'ఆదిత్య' డిగ్రీ అంటేనే కార్పొరేట్ ఉద్యోగాలు అంటేనే లక్షల జీతాలు
కాకినాడ లో బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.
బస్సు సదుపాయం కలదు.

ADITYA DEGREE COLLEGES
KAKINADA: Co-Ed. 79970 86667 | WOMEN'S 70369 66663 | ASCS 94404 42223 | ASMS 99891 76661
RAJAMAHENDRAVARAM: Co-Ed. 90003 76664 | WOMEN'S 99639 76665 | B-SCHOOL 73966 62337 | ANIMATION 79978 16664
AMALAPURAM: Co-Ed. 79972 76665
TUNI: Co-Ed. 79976 76665

## ఎడిటర్ వ్యూ

# పవన్ సర్వేలో అదే తేలిందా? ఇలాగయితే కష్టమేనా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే నెల నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. పదవులపైన కూడా క్లారిటీ ఇచ్చే అవకాశముంది. పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవుల విషయంలోనూ జనసేనాని కొంత కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఇన్నాళ్లు సినిమా షూటింగ్ లలో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఇక పార్టీకి 2014 నాటి హైప్ తెచ్చే ప్రయత్నంలో ఉన్నారట. ఇందుకోసం అనేక నియోజకవర్గాలలో సర్వేలు కూడా చేయిస్తున్నారు. తమకు పట్టున్న జిల్లాల్లో కొంత పార్టీని మరింత బలోపేతం చేసిన తర్వాత మిగిలిన నియోజకవర్గాలకు పార్టీని విస్తరించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ తన ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా చేస్తున్న ప్రయత్నాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంలో ఉన్నారు.

**ప్రభుత్వ నిర్ణయాలను...**

అవసరమైతే ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడానికి కూడా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఇటీవల మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ కూటమిలో అన్ని పార్టీలు సమన్వయంతో కలసి పనిచేస్తున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్ రాజధాని అమరావతి భూములు అదనంగా సేకరించే విషయంలో మాత్రం తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారు. రాజధానికి అదనపు భూమిని ఇవ్వడంలో బలవంతం ఏమీ లేదని, ఇష్టపూర్వకంగా ఇస్తేనే ప్రభుత్వం తీసుకుంటుందని, బలవంతంగా మాత్రం తీసుకోదని ప్రభుత్వం తరుపున చెప్పారంటే ఆయన అదనపు భూ సేకరణను వ్యతిరేకించినట్లే కనపడుతుంది. రాజధాని రైతుల్లో నెలకొన్న అసంతృప్తిని ఆయన గమనించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తుంది.

**ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను...**

జనసేన ఎమ్మెల్యేలతో పాటు కూటమి పార్టీల్లోని ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను కూడా ఆయన పసిగట్టినట్లు సమాచారం. స్థానికంగా సమస్యలను పరిష్కరించలేకపోతుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. జనసేనకు చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేల్లో దాదాపు పదిహేను మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉన్నట్లు సర్వే ద్వారా తేలడంతో వారిని పిలిచి క్లాస్ పీకేందుకు సిద్ధమయ్యారని చెబుతున్నారు. త్వరలోనే ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రానున్న నాలుగేళ్ల పాటు కష్టపడి పనిచేసి మంచి మార్కులు తెచ్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవన్న హెచ్చరికలు కూడా పవన్ జారీ చేసే అవకాశముందని తెలిసింది. మొత్తం మీద ఆగస్టు నెలలో ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చే అవకాశముంది.

# ఈ నెల 26 నుంచి సింగపూర్ లో సీఎం చంద్రబాబు పర్యటన

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టుబడుదారులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ, 1053 కి.మీ తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరులు గురించి వివరించనున్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరనున్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. మొదటి రోజు... సింగపూర్ సహా సమీప దేశాల్లో నివసిస్తున్న ప్రవాసాంధ్రుల సంఘం నిర్వహించే 'తెలుగు డయాస్పోరా' సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులపై ఆయా దేశాల వారిని ఆహ్వానించనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సీఎం పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు.

**విశాఖ పెట్టుబడుల సదస్సు లక్ష్యంగా...**

ఏపీలో పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమీ కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. ˚జిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో

కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజరవుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.

# ఇలాంటి సినిమాలకా మీరు సాయం చేసేది?: చంద్రబాబు, రేవంత్ రెడ్డిపై సీపీఐ నారాయణ ఫైర్

- మొదటి పేజీ తరువాయి

గురించి లక్షలాది మంది విద్యార్థులు ఎలా ప్రభావితం అవుతారు, ఎంత బాధపడతారు అనేది చూపించారు. ఒక సందేశాత్మక కోణంలో ఆ చిత్రాన్ని తీశారు. ఆ సినిమా ప్రివ్యూ చూశాను. నాకే ప్రభుత్వ సహాయం అక్కర్లేదని నారాయణమూర్తి అంటున్నాడు. అలాంటి నారాయణమూర్తిని చూసి సిగ్గుతెచ్చుకోవాలి.

కోట్ల రూపాయలతో సినిమాలు తీసేవాళ్లకు మీరు రాయితీలు ఇస్తారా? ఏపీ ముఖ్యమంత్రి కానీ, తెలంగాణ ముఖ్యమంత్రి కానీ... పవన్ కల్యాణ్ సినిమాకు, పుష్ప సినిమాకు, బాహుబలి సినిమాకు... ఇలాంటి వాటికి రాయితీ ఇవ్వడం ఏంటి? టికెట్ రేట్లు పెంచుకోమనడం, బ్లాక్ లో అమ్ముకోమనడం ఏంటి? ఇది దివాలాకోరు రాజకీయం తప్ప ఇంకోటి కాదు. ఇటువంటి పనులను ప్రజలు అసహ్యించుకుంటారు. ఈ సినిమాల్లో ఏవైనా సందేశం ఇచ్చారా? అటు, సందేశాత్మక చిత్రాలకేమో మీరు సాయం చేయడంలేదు... ఎర్రచందనం అమ్ముకోండి, బ్లాక్ మనీ చేసుకోండి, క్రైమ్ చేసుకోండి, కొట్టుకోండి, చంపుకోండి అంటూ హింసాత్మకంగా సాగే సినిమాలకు మీరు రాయితీలు ఇస్తున్నారు%ొ% సమాజానికి ఉపయోగపడే సినిమాలకు మాత్రం మీరు రాయితీలు ఇవ్వడంలేదు... ఇంతకంటే దివాలాకోరు రాజకీయం ఉంటుందా?" అని దుయ్యబట్టారు.

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!

- మొదటి పేజీ తరువాయి

ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజీజే) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సీఈవో గణేశ్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4 వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్ సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ) కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1,170మంది యువకులు హాజరుకాగా, 453 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.

# భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక ఒప్పందం... సంతకాలు చేసిన ఇరుదేశాలు

- మొదటి పేజీ తరువాయి

దీని ద్వారా భారత్ – బ్రిటన్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం కావడంతో పాటు ఇరు దేశాల మధ్య ప్రతి సంవత్సరం 34 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుందని అంచనాలు ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 4 రోజుల విదేశీ పర్యటనలో భాగంగా బ్రిటన్ చేరుకున్నారు. లండన్ విమానాశ్రయంలో

ఆయనకు ఘన స్వాగతం లభించింది. యూకేలో ఆయన రెండు రోజులు పర్యటిస్తారు. జులై 25, 26 తేదీల్లో మాల్దీవులలో పర్యటిస్తారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం... మరింత బలపడే అవకాశం

- మొదటి పేజీ తరువాయి

ఈ అల్పపీడనం మరింత బలపడే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ పశ్చిమ బెంగాల్, దానికి అనుకుని ఉన్న ఉత్తర ఒడిశా తీరాల వైపు కదిలే సూచనలు ఉన్నాయని వివరించింది. కాగా, ఈ అల్పపీడనంపై ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) అప్ డేట్ ఇచ్చింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# మాజీ మంత్రి అనిల్‌కు పోలీసుల నోటీసులు

- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని దూషించిన కేసులో మాజీ మంత్రి అనిల్‌కు నోటీసులు
- ఎల్లుండి విచారణకు హాజరు కావాలన్న కోవూరు పోలీసులు
- ఆయన ఇంట్లో లేకపోవడంతో నివాసానికి నోటీసులు అంటించిన పోలీసులు



కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని దూషించిన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి అనిల్ కుమార్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 26న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆయన ఇంట్లో లేకపోవడంతో నివాసానికి కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ నోటీసులు అంటించారు. కాగా, ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి కూడా పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

# ఎయిరిండియాకు డీజీసీఏ నాలుగు షోకాజ్ నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి గత ఆరు నెలల్లో ఎయిరిండియాకు డీజీసీఏ తొమ్మిది షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పౌర విమానయాన శాఖ ఇటీవల రాజ్యసభకు తెలియజేసింది. ఉల్లంఘనలకు సంబంధించి తగిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

# అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టులో క్యూపీఐఏఐ భాగస్వామ్యం...

- మొదటి పేజీ తరువాయి

అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది.

క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగుపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపీఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# కాలధర్మం చెందాక వీలునామాతో తిరుమల శ్రీవారికి కోట్ల రూపాయల భారీ విరాళం

**టీటీడీకి చెందేలా వీలునామా రాసిన ఐఆర్ఎస్ అధికారి వైవీఎస్ఎస్ భాస్కర్ రావు**

**రూ. 3 కోట్ల నివాస గృహం, రూ. 66 లక్షల నగదు టీటీడీకి చెందేలా వీలునామా**

**టీటీడీకి ఆస్తి పత్రాలు, చెక్కులను అందించిన ట్రస్టీలు**



హైదరాబాద్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి వైవీఎస్ఎస్ భాస్కర్ రావుకు చెందిన రూ. 3 కోట్లకు పైగా ఆస్తి, నగదును ట్రస్టీలు తిరుమల తిరుపతి దేవస్థానంకు అందించారు. వైవీఎస్ఎస్ భాస్కర్ రావు ఇటీవల కన్నుమూశారు. ఆయన చివరి కోరిక మేరకు ట్రస్టీలు తిరుమల శ్రీవారికి భారీ విరాళం అందజేశారు. భాస్కర్ రావు మరణానంతరం తన ఆస్తులను వీలునామా ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి అందేలా ఏర్పాటు చేశారు. ఈ మేరకు ట్రస్టీలు ఎం. దేవరాజ్ రెడ్డి, సత్యనారాయణ, లోకనాథ్ వీలునామాకు సంబంధించిన పత్రాలను తిరుమల తిరుపతి దేవస్థానానికి అందజేశారు. రూ. 3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు రూ. 66 లక్షలను విరాళంగా ప్రకటిస్తూ భాస్కర్ రావు వీలునామా రాశారు. వనస్థలిపురంలో 'ఆనంద నిలయం' పేరుతో ఉన్న 3,500 చదరపు అడుగుల విస్తీర్ణంలోని భవనాన్ని ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం వినియోగించాలన్న ఉద్దేశంతో టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకులో దాచుకున్న డబ్బులో టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ. 36 లక్షలు, సర్వశ్రేయాస్, వేదపరిరక్షణ, గో సంరక్షణ, విద్యాదాన, శ్రీవాణి ట్రస్టులకు రూ. 6 లక్షల చొప్పున విరాళంగా ఇవ్వాలని ఆయన తన వీలునామాలో పేర్కొన్నారు. భాస్కర్ రావు చివరి కోరిక మేరకు ట్రస్టీలు టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.




## టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.2 కోట్లు విరాళం

**తిరుమల పెన్ పవర్ జులై 24 :** హైదరాబాద్‌కు చెందిన ట్రినిటీ కంబైన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.2 కోట్లు (వేర్వేరు చెక్కుల రూపంలో) విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలి

### - చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్





**కర్నూలు, పెన్ పవర్ జులై 24 :** బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్ ల వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పేర్కొన్నారు. గురువారం సాయంకాలం చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్‌లతో నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్,సానుకూల ప్రజా దృక్పథం, ఆర్‌టిజిఎస్ లెన్స్‌పై సూచనలు,సిటీ గ్యాస్ పంపిణీ లో సమస్యలపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ పి 4 ఫౌండేషన్‌కు సంబంధించి గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దత్తత కార్యక్రమం త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. మార్గదర్శి ఆన్లైన్‌లో దత్తత కొరకు ప్రయత్నం చేస్తున్నపుడు మొత్తం గ్రామం దత్తత క్రింద కు వస్తోందని, ఈ అంశాన్ని సరిచేయాలని కలెక్టర్ కోరారు. ఒక మార్గదర్శికి కొన్ని కుటుంబాలకు మాత్రం పరిమితం చేయాలని చీఫ్ సెక్రటరీని కలెక్టర్ కోరారు. పాజిటివ్ పర్సెప్షన్‌లో భాగంగా విద్యుత్ శాఖకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ చీఫ్ సెక్రటరీకి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి డా.బి.నవ్య, సిపిఓ హిమప్రభాకర్ రాజు, ఎస్‌ఈ ట్రాన్సకో ఉమాపతి, జడ్పి సిఈఓ నాసర రెడ్డి, డిపిఓ భాస్కర్,డిడి మైన్స్ రాజశేఖర్, డి ఎస్ ఓ రాజా రఘువీర్, పిసిబి ఈఈ కిషోర్ రెడ్డి,అడిషనల్ మున్సిపల్ కమీషనర్ కృష్ణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, డిఆర్డిఎ ఎపిడి పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం కింద మంజూరు అయ్యే నిధులను

# గ్రామాల అభివృద్ధికి వినియోగించండి

### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ జులై 24 :** ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం మంజూరు అయ్యే నిధులను గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం అమలు పై సంబంధిత అధికారులతో కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకం కింద దళిత జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలను అభివృద్ధి చేయడం లక్ష్యం అన్నారు.. మొదటి విడతలో ఈ పథకం ద్వారా మూడు ఎంపిక చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.. ఓర్వకల్లు మండలంలోని బొడ్డువానిపల్లె గ్రామం, ఆదోని మండలంలోని నారనపురం గ్రామ పంచాయతీ, చాగి గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని ఎనిగబాల గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, పనులు పూర్తి చేసిన వాటికి రెండు రోజుల్లోపు యుటిలైజేషన్ సర్టిఫికెట్ ను సమర్పించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద ఫేజ్ 2 లో 9 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.హొళగుంద మండలం మార్లమాడికి, కర్నూలు మండలం పసుపుల గ్రామ పంచాయతీ లోని నూతనపల్లె, పెద్దకడబూరు మండలం మ్యకదోన, ఆస్పరి మండలం నగరూర్, ఓర్వకల్లు మండలంలోని ఉప్పలపాడు, మంత్రాలయం మండలంలోని బూదూర్, గూడూరు మండలంలోని గుడిపాడు, గూడూరు మండలంలోని కే.నాగలాపురం గ్రామపంచాయతీ, కురువ నాగలాపురం గ్రామం, నందవరం మండలం మాచపురం గ్రామాలను ఎంపిక చేసి, ఈ గ్రామాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పాఠశాలల్లో, అంగన్వాడి సెంటర్లలో మరమ్మతుల పనులు, త్రాగునీటికి సంబంధించి ఫిల్టర్ బెడ్ సమస్యలు, పంచాయతీరాజ్ కి సంబంధించి అప్రోచ్ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, మౌలిక సదుపాయాలు తదితర పనులను ఈ నిధులతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు...ఏదైనా పథకానికి సంబంధించి గ్యాప్ ఉన్నట్లయితే, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన నిధులు వినియోగించుకుని, ఆ గ్యాప్ ను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, జల వనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రా రెడ్డి,ఐసిడిఎస్ పిడి నిర్మల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈ నాగేశ్వర రావు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్‌ఈ ఉమాపతి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు..

### సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో

# సౌకర్యంగా మౌలిక వసతులు



**తిరుపతి, పెన్ పవర్ జులై 24 :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని అందుకు, పెండింగ్ లో ఉన్న మరమ్మత్తుల పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వాటికి సంబంధించిన అంచనాల ప్రతిపాదనలను నిర్దేశించిన గడువులోపు పంపించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలతో పాటు మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులు, ఇంజినీరింగ్ శాఖాధికారులతో వసతి గృహాల నిర్మాణ పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల అభివృద్ధిపై అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆ దిశగా.. వసతి గృహాలలోని పిల్లలకు కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన మరమ్మత్తుల పనులను సకాలంలో నాణ్యతతో నిర్దేశించిన గడువులోపు పూర్తిచేయాలని తెలిపారు. పనులకు సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించినందున, వాటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత శాఖలు మరమ్మత్తుల అవసరాలను గుర్తించి, అవసరమైన నిధుల అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనంగా అవసరమైన నిధులు సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ద్వారా సమీకరించి మరమ్మత్తులు పనులు వేగవంతం చేయాలన్నారు. వసతి గృహాల్లో మరుగుదొడ్ల మరమ్మత్తులు, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా, చూసుకోవాలన్నారు.. ప్రతి కొళాయికి ట్యాప్ ఏర్పాటు, ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్‌ఈడి బల్బులు, వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్, స్టోర్‌కు మెష్, కిటికీలకు దోమల మెష్, తలుపులు, లీకేజీ రహిత గదులు, ఫ్లోరింగ్, ఆర్‌ఓ త్రాగునీటి ప్లాంట్ లాంటి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. నాసిరకం మెటీరియల్‌ను వాడరాదని స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల మరమ్మత్తుల నిమిత్తం ఏపీ ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో వినియోగించి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. పనుల విషయంలో ఎలాంటి జాప్యం చేయరాదని అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మరమ్మత్తుల పనులకు సంబంధించిన బిల్లులు అప్లోడ్ చేసి పనులు మొదలుపెట్టేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి విక్రం కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజాసోము, మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయ కర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త పద్మజ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు, అసిస్టెంట్ సంక్షేమ అధికారులు, అసిస్టెంట్ ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో...

# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జులై 24 :** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో... నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున వాతావరణ శాఖ సూచనలు దృష్టిలో ఉంచుకొని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు గురువారం వివిధ శాఖల అధికారులకు ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ భవనాలలో శిథిలావస్థలో ఉన్న గదులలో పిల్లలను పడుకోనివ్వవద్దు. పాఠశాలలు, కళాశాలలు & రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూట్‌లలోని శిథిలావస్థలో ఉన్న గదులలో తరగతులు నిర్వహించడానికి అనుమతించవద్దని సూచించారు. అలాగే మట్టి ఇళ్లలో ఉండడానికి అనుమతించరాదు. దీనిని పక్కగా పర్యవేక్షణ చేయాలన్నారు. ఇట్టి అంశాలలో ఏదైనా అలసత్వం వహిస్తే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ప్రభుత్వ ప్రాజెక్టులకు

# భూముల కేటాయింపులు

### - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, పెన్ పవర్ జులై 24 :** జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వ భూముల కేటాయింపులు వేగవంతంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, సివిల్ సప్లైయిస్, తదితర అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, డీఎస్ఓ, తహసిల్దార్ లు, ఆర్ఎస్డిటిలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏపీఐఐసీ, అన్న క్యాంటీన్లు, జడ్జిల కాంప్లెక్స్ లు, రైల్వే ప్రాజెక్టులు, నెడ్ క్యాప్, మైనర్ ఇరిగేషన్, ఎన్.హెచ్544డి, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూములను గుర్తింపు, కేటాయింపులను వేగంగా చేపట్టాలన్నారు. ఆయా ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన అందజేయాలని, ఈ విషయమై ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. హౌస్ సైట్ దరఖాస్తులకు సంబంధించి పెండింగ్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సివిల్ సప్లైయిస్ పరిధిలో ఈనెల 25వ తేదీ నాటికి ఎంఎల్ఎస్ పాయింట్లకు సరకుల రవాణా పూర్తి చేయాలని, ఇప్పటివరకు జిల్లాలో 37 శాతం స్టాక్ పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, మిగిలినది రెండు రోజుల్లోపు పూర్తి చేయాలని, ఎంఎల్ఎస్ పాయింట్లను ఆర్డీఓలు తనిఖీలు చేయాలన్నారు. ఈ విషయమై నిత్యం మానిటర్ చేసి నిత్యవసరాల సరుకుల రవాణా వెంటనే పూర్తి చేయాలని, 26వ తేదీ నుంచి సరుకుల పంపిణీ చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో సిఎస్డిటిలు, తహసిల్దార్లు ఎఫ్.పి షాపులను తనిఖీలు చేయాలన్నారు. అంతకుముందు ఆయా శాఖల అధికారులతో జీరోపావర్టీ పీ4పై సమీక్ష నిర్వహించారు. పీ4పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ కార్యక్రమం కింద మార్గదర్శకులను గుర్తించడం, బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వడం చేయాలని, ఇందులో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు పురోగతి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ హితంగా విత్తన రాఖీలు...

- పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన రాఖీలు - వృక్షాబంధన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- మహావృక్షాలను కాపాడడం మన బాధ్యత - శ్రీలక్ష్మి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఎపిపిసిబి






**విశాఖ పెన్ పవర్ జులై 24 :** పర్యావరణ హితంగా విత్తన రాఖీలు తయారు చేద్దాం అని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీలక్ష్మి కోరారు. గురువారం ఉదయం విశాఖ మహానగరంలోని ఎంవిపీ కాలనీలో సమత డిగ్రీ కళాశాలలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం నేతృత్వంలో నిర్వహించిన విత్తన రాఖీల తయారీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన రాఖీలు తయారుచేసిన విద్యార్థులను అభినందించారు . ప్లాస్టిక్ తో తయారుచేస్తున్న రాఖీల వల్ల కాలుష్యం పెరుగుతుందన్నారు ఈ విషయాన్ని గ్రహించి ప్రతి ఒక్కరు విత్తనాల రాఖీలు తయారు చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన రాఖీలు అనే అంశాన్ని అందరూ గ్రహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఓ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వృక్షాబంధన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మహావృక్షాలను కాపాడడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇందుకోసం జాతీయ స్థాయిలో పలు స్వచ్ఛంద సంస్థలు, యువజన, మహిళా సంఘాలతో కలిసి ముందడుగు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, వనమాలి సిటిజి అడ్మిన్ మళ్ళ సరిత ఇతర సభ్యులు, ఏక్షన్ ఎయిడ్ కర్ణాటక సంస్థ అనకాపల్లి ఫెసిలిటేటర్ కృష్ణ కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఓ కోఆర్డినేటర్ రాజేశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## అర్హులైన బంగారు కుటుంబాలను గుర్తించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ జూలై 24 :** గ్రామ సభల ద్వారా మార్గదర్శిలతో పాటు ఇంకను అర్హులైన బంగారు కుటుంబాలను గుర్తించి... పేదరికం నుంచి బంగారు కుటుంబాలు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఏపీ సచివాలయం నందలి సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్టీజిఎస్ లెన్స్ పై సూచనలు, నగర గ్యాస్ సరఫరాకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణు చరణ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ (పి-4 )మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో గ్రామ సభల ద్వారా మార్గదర్శి మరియు బంగారు కుటుంబాలను గుర్తించే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలలో అవసరాలను గుర్తించేందుకు సర్వే చేపట్టడం జరుగుతోందని పి-4 మోడల్ సర్వే గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే మార్గదర్శులను గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలపై ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా అధికారులు కృషి చేయాన్నారు. విద్యుత్, ఇసుక, గృహ నిర్మాణం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లైసెన్సుల జారీ తదితరాలలో పారదర్శక సేవలను అందించి ప్రజలలో అవగాహన పెంచాలని చెప్పారు. అలాగే ఆర్టీజియస్ లో రోజువారి కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను జిల్లా స్థాయి అధికారులు, మండలంలో తాసిల్దార్, ఎంపీడీఓలు అవగాహన పెంచుకొని ఆ మేరకు ప్రగతి సాధనకు కృషి చేయాలి. అలాగే జిల్లాకు సంబంధించి ప్రగతి డేటాలో ప్రభుత్వం నిర్దేశించిన డాక్యుమెంట్లను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీసీ లో సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పి-4 పథకంపై అధికారులు దృష్టి సారించండి

### - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి







**కడప పెన్ పవర్ జులై 24 :** జిల్లాలో ప్రజలు, ప్రభుత్వం, దాతల భాగస్వామ్యంతో కూడిన పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి4 పాలసీ,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.విద్యుత్,ఉచిత ఇసుక పంపిణీ,హౌసింగ్ వంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. గ్రామ సభల్లో గ్రేజింగ్ భూములపై తీర్మానాలు చేసి సంబంధిత శాఖలకు పంపాలన్నారు. వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హాజరతయ్య, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,జెడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం, గనుల శాఖ డిడి శ్రీ వేంకట సాయి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### విజయవాడలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో

## అష్టబంధన మహాసంప్రోక్షణ



**తిరుపతి పెన్ పవర్ జూలై 24 :** టిటిడికి అనుబంధంగా ఉన్న విజయవాడలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అష్టబంధన జీర్ణోద్ధారణ మహాసంప్రోక్షణ జూలై 26 నుండి 31వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించ నున్నారు. ఆగమ శాస్త్ర నిబంధనల మేరకు శాస్త్రోక్తంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి అష్టబంధన మహా సంప్రోక్షణ చేపట్టడం ఆచారంగా వస్తోంది. ఈ కార్యక్రమానికి జూలై 26వ తేదీ శనివారం సాయంత్రం 6.30 నుండి రాత్రి 08.30 గం.ల వరకు మృత్సంగ్రహణము, అంకురార్పణము చేపట్టనున్నారు. ఇందులో భాగంగా జూలై 27వ తేదీ ఉదయం 09.00 - 12.00 గం.ల వరకు అగ్ని మథనము, పంచాగ్ని ప్రణయనము, అగ్ని ప్రతిష్ట, సాయంత్రం 06.30 గం.లకు బింబాత్ కుంభే కళాపకర్షణ, ఉపచార సమర్పణము, ఉక్త హోమములు చేపడుతారు. జూలై 28న సోమవారం ఉదయం 09.00 గం.లకు నవగ్రహారాధన, నవగ్రహమఖము, ప్రధాన హోమములు, సాయంత్రం 06.30 గం.లకు ఉక్త హోమములు, కుంభ రాధనలు, అభి మంత్రణము నిర్వహిస్తారు. జూలై 29వ తేదీన ఉదయం 09.00 గం.లకు సర్వ శాంతి హోమములు, సాయంత్రం 06.30 సర్వ దోషా పశమనార్థము సహస్రాహుతి హోమములు చేపడుతారు. జూలై 30వ తేదీ ఉదయం 09.00గం.ల నుండి అష్టబంధన ద్రవ్యా రాధనము, మహా శాంతి హోమములు, ఉష్ణ బంధనము, అష్టబంధ ప్రయోగము, సాయంత్రం 04.00 గం.లకు సర్వ దోషప్రాయశ్చిత్త శాంతి హోమము, రాత్రి 07.00 గం.లకు మహా శాంతి తిరుమంజనము, ధాన్యా ధివాసము, సర్వ దైవత్య హోమము చేపడుతారు. జూలై 31వ తేదీ ఉదయం 07.30 గం.లకు మహా పూర్ణాహుతి, ఆలయ ప్రవేశము, అనంతరం చిత్త నక్షత్ర యుక్త గురువారము తులాలగ్న శుభముహుర్తమున ఉదయం 11.25 గం.ల నుండి 12.24 గం.ల వరకు కళావాహనం, ప్రథమ కాలార్చనము, మహా సంప్రోక్షణ, అక్షతారోహణ, బ్రహ్మ ఘోష తదితర కార్యక్రమాలు చేపడుతారు.

## అహుడా పనులను వేగవంతం చేయాలి


### - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ



**అనంతపురం, పెన్ పవర్ జులై 24 :** అహుడా పరిధిలో ఉన్న పెండింగ్ పనులను సత్వరమే వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో అహుడా చైర్మన్ టి.సి. వరుణ్‌తో కలిసి అహుడా పని తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎం.ఐ.జి లేఅవుట్ల భూముల సేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను పరిశీలించి, అవసరమైన మేరకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇళ్ల నిర్మాణం అనంతరం ప్రజలు నివసించడానికి అనువైన మౌలిక సదుపాయాలు అందించగలిగే భూములను గుర్తించాలని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని పెనుగొండ, ధర్మవరం, మడకశిర, గుత్తి, కూడేరు, కోడూరు, కందుకూరు ప్రాంతాల్లో లేఅవుట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, ఇంజనీరింగ్ పనులు, ప్రభుత్వ-ప్రైవేటు భూసేకరణలపై ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్లాట్ల కేటాయింపులో పారదర్శకంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగర కేంద్రాలకు దగ్గరగా ఉన్న అభివృద్ధి చేయదగిన నాణ్యమైన భూములపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ, ఇతర ప్రాథమిక సదుపాయాలతో కూడిన ప్లాన్లను సిద్ధం చేసుకోవాలని ఇన్చార్జి కలెక్టర్ సూచించారు. పనులను పూర్తి చేయడంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అధికారులకు తెలిపారు. అహుడా సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఈఈ దుష్యంత్, జె.పి.ఓ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు 88,687 మంది అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూలై 24 :** జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్రను పట్టిషంగా అమలు చేస్తూ నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లా వయోజన విద్య శాఖ అధికారి మహమ్మద్ అజాద్, జిల్లా వయోజన శాఖ నోడల్ అధికారి ప్రసాద్, పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, mepma పిడి రవీంద్ర, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డి ఈ ఓ కె వి న్ కుమార్, ఐ సి డి ఎస్ పి డి వసంత బాయి లతో ఉల్లాస్ –అక్షర ఆంధ్ర కార్యక్రమం పై జామ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉల్లాస్ - అక్షర ఆంధ్రను పట్టిషంగా అమలు చేస్తూ నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని, ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి తిరుపతి జిల్లాలో 12,085 మంది వయోజన నిరక్షరాస్యులను లక్ష్యంగా పెట్టుకుని అమలైన అక్షరాస్యత కార్యక్రమం విజయవంతమైందన్నారు. 2025-26 సంవత్సరానికి మన తిరుపతి జిల్లాలో 88,687 మంది నిరక్షరాస్యులను లక్ష్యంగా నిర్ణయించి బోధనా తరగతులు నిర్వహించాలని తెలిపారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ 100% వయోజన ప్రాథమిక అక్షరాస్యత సాధించాలని లక్ష్యంతో అక్షర ఆంధ్ర అనే ప్రత్యేక అక్షరాస్యత కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 15 -59 సంవత్సరాల వయసుగల మహిళలు, పురుషులకు, కూలీలు, ఎస్ టి, ఎస్ సి మైనారిటీలకు చదవడం, రాయడం, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు అని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డ్వామా (MGNREGS), MEPMA, డి ఆర్ డి ఎ , ఐసిడిఎస్, డీఈ ఓ వంటి సంస్థల సహకారం కీలకం కానుందని, ముఖ్యంగా, నిరక్షరాస్యులను గుర్తించి వారికి స్వచ్ఛందంగా బోధించేందుకు ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు.

## హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




**తిరుపతి, పెన్ పవర్ జూలై 24 :** బాల బాలికల కోసం ఏర్పాటు చేసిన హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన బాలల హక్కుల పరిరక్షణ పై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి సంబం ధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూ.. కమిషన్ మరియు అన్ని శాఖలు కలిసి బాల బాలికల కోసం ఏర్పాటు చేసిన చట్టాలన్నీ సక్రమంగా అమలుపరిచే బాధ్యత అంద రిదీ అని తెలిపారు. బాల బాలికల కోసం చేసిన చట్టాలపై అవగా హన కలిగి ఉండాలని తెలిపారు. అన్ని రెసిడెన్షియల్, హాస్టల్లో జాతీయ బాలల హక్కుల కమిషన్ వారి సూచనలు తప్పక పాటిం చాలని తెలిపారు. బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ మీద దృష్టి సారించి జిల్లాలో వీటి నియంత్రణకు కృషి చేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంతబాయి, డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, డిఎస్పి శ్రీలత సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, సిడిపిఓలు పాల్గొన్నారు.






## శ్రీవారిపై అచంచలమైన భక్తిని చాటుకున్న భక్తుడు

### మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహం, రూ.66 లక్షలు విరాళం

**తిరుపతి పెన్ పవర్ జూలై 24 :** హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ శ్రీ వై.వి.ఎస్.ఎస్. భాస్కర్ రావు తన మరణానంతరం వీలునామా ద్వారా టీటీడీకి రూ.3 కోట్ల విలువైన నివాస గృహంతో పాటు తన బ్యాంకు ఖాతాల్లో దాచుకున్న రూ.66 లక్షలను విరాళంగా అందించి అచంచలమైన భక్తిని చాటుకున్నారు. హైదరాబాద్ వనస్థలిపురం ప్రాంతంలో ఉన్న “ఆనంద నిలయం” అనే 3,500 చదరపు అడుగులు గల భవనాన్ని, ఆధ్యాత్మిక కార్యకలాపాల కోసం ఉపయోగించాలన్న ఉద్దేశంతో ఆయన టీటీడీకి విరాళంగా ఇస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు. తను బ్యాంకులో దాచుకున్న సొమ్మును టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.36 లక్షలు, శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.6 లక్షలు, శ్రీవాణి ట్రస్టుకు రూ.6 లక్షలు విరాళంగా అందివ్వాలని సంకల్పించారు. తన జీవితాంతం శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో అంకితమై ఉండాలని ఆకాంక్షించిన శ్రీ భాస్కర్ రావు అంతిమ కోరిక మేరకు ఆయన మరణానంతరం ట్రస్టీలు ఎం.దేవరాజ్ రెడ్డి, శ్రీ వి.సత్యనారాయణ, శ్రీ బి.లోకనాథ్ లు వీలునామా ప్రకారం టీటీడీకి చెందాల్సిన ఆస్తి పత్రాలు, చెక్కులను గురువారం ఉదయం శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సీ.హెచ్. వెంకయ్య చౌదరి అందజేశారు. ఈ మేరకు భాస్కర్ రావు ట్రస్టీలను అదనపు ఈవో సత్కరించి ఈ సత్కార్యానికి కృషి చేసినందుకు గాను అభినందనలు తెలియజేశారు.

## స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్‌పై సమీక్ష






**నంద్యాల పెన్ పవర్ జూలై 24 :** ఏపీ సచివాలయం నందలి సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్టీజిఎస్ లెన్స్ పై సూచనలు, నగర గ్యాస్ సరఫరాకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణు చరణ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎర్రకోట వేదికపై ధర్మవరం ప్రతినిధ్యం

- గొట్లూరు సర్పంచ్ నరసమ్మ గారికి అరుదైన గౌరవం
- జాతీయ స్థాయిలో ధర్మవరం నాయకత్వపు జెండా ఎగరబోతోంది!.
- ధర్మవరం గొప్పతనం ఢిల్లీలో ప్రతిధ్వనించనుంది!
- నరసమ్మ అరుదైన గౌరవం- ధర్మవరం నియోజకవర్గానికి గర్వకారణం : మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం పెన్ పవర్ జూలై 24 :** ఈ ఏడాది 2025, ఆగస్ట్ 15న ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరగనున్న స్వాతంత్ర దినోత్సవ జాతీయ వేడుకలలో పాల్గొనే అరుదైన అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ ముగ్గురిలో ఒకరుగా, సత్యసాయి జిల్లా-ధర్మవరం నియోజకవర్గం-గొట్లూరు గ్రామ సర్పంచ్ పిట్టా నరసమ్మ ఎంపిక కావడం ఎంతో గర్వకారణం. గ్రామస్థాయిలో విశేష సేవలు అందించి, గ్రామాభివృద్ధికి నిబద్ధత చూపిన నాయకురాలిగా ఆమెకు కేంద్రం నుండి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, గురువారం గొట్లూరు గ్రామానికి చేరుకొని నరసమ్మ గారి స్వగృహాన్ని స్వయంగా సందర్శించి, ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, ప్రత్యక్షంగా అభినందనలు తెలిపారు. అలాగే ఆమెను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారితో ఫోన్ కాల్ మాట్లాడించారు, ఫోన్ కాల్ ల సంభాషణలో మంత్రి సత్య కుమార్ యాదవ్, నరసమ్మ ని ప్రత్యేకంగా అభినందిస్తూ మీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించటం అభినందనీయం. మీ వంటి ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి స్ఫూర్తి కావాలి. ధర్మవరం ప్రజల తరపున గర్వంగా భావిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ, బోయ నాగయ్య, పోతుకుంట రాజు, పవన్ కుమార్ రెడ్డి, జనసేన చిరంజీవి, రామ్మోహన, జి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ విద్యార్థికి ప్రాధమిక చికిత్సపై శిక్షణ ఇవ్వాలి

**కావలి : పెన్ పవర్ జులై 24 :** కావలి డివిజన్ లోని ప్రతీ ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ శాఖలు ప్రారంభించాలని ఆర్డీఓ మరియు రెడ్ క్రాస్ అధ్యక్షులు యం సన్నీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్‌లోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు కళాశాల ప్రిన్సిపాల్ లతో జూనియర్ రెడ్ క్రాస్ మరియు యూత్ రెడ్ క్రాస్ లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థికి ప్రాధమిక చికిత్స, సీపీఆర్ (గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు పునర్జీవం చేసే ప్రక్రియ) నేర్పించాలని, అందుకు కావలి రెడ్ క్రాస్ సహకారం అందిస్తుందని అన్నారు.

# ప్రతీ క్షణం మనల్ని ముందుకు నడిపించే మార్గదర్శకత్వం మనలోనే ఉంది

## కానీ, మౌనంగా ఉండి మనం ఎప్పుడైనా వినడానికి ప్రయత్నించామా?



కర్ణాటక పెన్ పవర్ జూలై 24 : తారతమ్యం ఒక శస్త్రవైద్యుడు తన కారును మరమ్మతుల కోసం ఒక మెకానిక్ వద్దకు తీసుకెళ్లాడు. సర్వసాధారణంగా అతను మెకానిక్‌తో చాలా సరదాగా మాట్లాడేవాడు.

ఒకసారి, కార్ మెకానిక్ ఇలా అన్నాడు, "డాక్టర్, మనమిద్దరం ఒకే పని చేస్తాం, నేను కార్ ఇంజిన్ లను రిపేర్ చేస్తాను, మీరేమో మనుషుల గుండెలను రిపేర్ చేస్తారు. కానీ మనం చేసే పనికి మనకి వచ్చే పారితోషికంలో మాత్రం చాలా తేడా ఉంది. మీకు నాకంటే చాలా రెట్లు ఎక్కువ డబ్బు వస్తుంది! ఎందుకలా?" "అవును, నిజమే ... కానీ దానికి ఒక ముఖ్యకారణం లేకుండా లేదు కదా," అని ఆ సర్జన్ చాలా తేలికగా చెప్పాడు. "సరే, నేను చేసే శ్రమ చూడండి," అంటూ మెకానిక్ ఇలా వివరించడం ప్రారంభించాడు, "మొదట, నేను కారు ఎలా నడుస్తుందో చూడటానికి ఇంజిన్ ని తనిఖీ చేస్తాను, ఆపై దాన్ని తెరిచి, దాని వాల్వ్ లన్నింటినీ సరిచేసి, అన్ని వైరింగ్ లను సరిచేసి, ఆయిల్ చెక్ చేసి, ఆపై అన్నింటినీ వాటి యధాస్థానంలో బిగిస్తాను. అప్పుడది కొత్త ఇంజన్ లా పని చేస్తుంది. ఈ పని చేస్తున్నప్పుడు నా బట్టలు, చేతులు కూడా పూర్తిగా మురికిగా అయిపోతాయి. నేను కారు ఇంజిన్‌తో ఏమి చేస్తానో, మీరు మనుషుల గుండెతో అదే చేస్తారు. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు గొప్పగా ఎలా భావించగలరు? మరి మన పనికి ఇచ్చే పారితోషకంలో కూడా ఇంత తేడా ఎందుకు?" సర్జన్ ఒక్క క్షణం మౌనంగా ఉండి, ఆ తర్వాత చిరునవ్వుతో ఇలా సమాధానమిచ్చాడు, "మిత్రమా, కారు ఇంజిన్ నడుస్తూండగా మీరు దాన్ని సరిచేయగలరా...? కానీ గుండెలు కొట్టుకుంటుండగా, అవి స్పందిస్తుండగానే వాటిపై నేను పని చేస్తాను!" సర్జన్ సమాధానం విన్న మెకానిక్ ఆవాక్కైపోయాడు! మిత్రులారా, కథ ఇక్కడ పూర్తయింది, కానీ అది జీవితంలో కొత్త ఆరంభాన్ని తీసుకురాగలదు... మనందరికీ ఒక అందమైన హృదయం ఉంది, అది నిరంతరం కొట్టుకుంటూ ఉంటుంది, అది ఆగిపోయిన క్షణం, ప్రపంచంలోని ఏ మెకానిక్ కూడా దానిని మళ్ళీ ప్రారంభించలేరు! కానీ ఈ క్షణం, మీరు ఈ కథ చదువుతున్నప్పుడు, ఆ గుండె కొట్టుకుంటోంది. మనం ఎప్పుడైనా దాని వైపు దృష్టి సారించామా? మీ హృదయాన్ని వినండి, అది మనకు నిజమైన మార్గనిర్దేశం చేస్తుంది! అని అందరూ అంటారు". ఇప్పుడే మన హృదయంతో అనుసంధానం అయ్యి, దానికి మన కృతజ్ఞతలు ఎందుకు తెలియజేయకూడదు! "హృదయం ద్వారా మనం మన ఆత్మతో అనుసంధానం అవ్వగలం. అందువల్లనే, హృదయం మీద ధ్యానించడం వెనుక ఒక గొప్ప సిద్ధాంతం ఉంది." మనం శ్రద్ధ పెట్టినప్పుడు మాత్రమే మన హృదయం మనతో మాట్లాడుతుంది. మనం దానిపై ఎంత శ్రద్ధ వహిస్తే, అది మనల్ని మరింత సరైన దిశలో నడిపిస్తుంది.





**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

## ఒకరు అంతరంగంలో ఎంత విశాలంగా ఉన్నారన్నది

# వారి బాహ్య రూపం నుండి మనం తెలుసుకోగలమా?



**కన్న పెన్ పవర్ జూలై 24 :** వాషింగ్టన్ పోస్ట్ లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న నాకు, పారిస్ హిల్టన్ నుండి ఓప్రా విన్ ఫ్రే వరకు చాలా మంది ప్రముఖ వ్యక్తులను కలుసుకుని, ఇంటర్వ్యూ చేసే అవకాశం లభించింది. కానీ చెన్నైలోని మైలాపూర్, కర్పగాంబాల్ ఆలయం సమీపంలో ఉంటున్న కలైవాణితో నేను జరిపిన ఇంటర్వ్యూ యొక్క ఈ అనుభవం నిజంగా అపూర్వమైనది. నేను ఆ అమ్మాయితో గడిపిన ఆ కొద్ది సమయంలో నాకు కలిగిన అనుభవాన్ని మీ అందరితో ఇక్కడ పంచుకుంటున్నాను. సెప్టెంబరు 2008లో, నా భార్య పద్మ, నేను ఎక్కువ సమయం మైలాపూర్ లో గడపాలని నిర్ణయించుకున్నాం, అందుకే మేము కర్పగాంబాల్ గుడి దగ్గర ఒక అపార్ట్‌మెంట్ తీసుకున్నాం. దేవాలయంలోనూ, మైలాపూర్ లోనూ మా మూలాలను ఇంకా బలోపేతం చేసుకునే పని మీద దృష్టి సారించాం. శంకరుడు లేదా స్వామి వివేకానంద గురించి ఏదో అన్వేషించకుండా, తన పుట్టుకతో వచ్చిన విశ్వాసంతో జీవించడానికి ఎంచుకున్న ఆ మాడ వీధిలోని ఒక సాధారణ మానవుడికి ఉన్నంత గొప్పగానే, వేదాలు, ఉపనిషత్తుల గురించిన జ్ఞానం నాకూ ఉంది.

ఒకరోజు నేను భారతీయ విద్యాభవన్ లో ఒక ఉపన్యాసాన్ని విన్నాను, అక్కడ గోదా వెంకటేశశాస్త్రి "తత్వ-బోధ" యొక్క ఆంతర్యాన్ని వివరించారు. ఆ వివరణ వినగానే ఆదిశంకరుల రచనలను అర్థం చేసుకోవాలనే ఉత్సాహం నా మనసులో కలిగింది. ఆలయాన్ని సందర్శించిన తరువాత మేం "గిరి ట్రేడింగ్" కి వెళ్లి, అక్కడ 'తత్వ-బోధ' పుస్తకం కోసం వెతకడం ప్రారంభించాం.

అక్కడ చాలా మంది రకరకాల పుస్తకాలు, సీడీలు కొనుక్కోవడం, భజనల నుంచి బొంబాయి జయశ్రీ వరకు ఉన్న సీడీలను సేకరించటం చూసినప్పుడు మేం సరైన స్థలానికే వచ్చామని అర్థమైంది. మేం ప్రవేశించిన వెంటనే, నేను "తత్వ-బోధ" పుస్తకం కోసం వెతకడం ప్రారంభించాను, నా భార్య భారతియార్ పాటలు, ఇంకా MS సంగీతాన్ని సేకరించడం ప్రారంభించింది. క్యాషియర్ పక్కన నిలబడి మా కదలికలన్నింటినీ చాలా జాగ్రత్తగా ఒక అమ్మాయి గమనిస్తోంది.. ఆమె కలైవాణి. నా జర్నలిస్ట్ మనసు అవివేకిగా కనిపిస్తున్న ఈ అమ్మాయి గురించి అనవసరంగా ఆలోచించడం మొదలుపెట్టింది. ఈ అమ్మాయి బహుశా పక్క ఊరి నుంచి వచ్చి ఉండచ్చు, 17, 18 ఏళ్లు ఉండొచ్చునేమో, ఎనిమిదో తరగతి కూడా పాసయి ఉండకపోవచ్చు, పేదరికం వల్ల పాపం ఇక్కడ పని చేస్తోందని... ఇలా అనుకోవడం మొదలుపెట్టాను. ఆ అమ్మాయి నా వైపు పదే పదే చూస్తున్నది, కానీ నేను అదేమీ పట్టించుకోకుండా "తత్వ-బోధ"కి సంబంధించిన పుస్తకం కోసం వెతకడం ప్రారంభించాను. "సంధ్యా వందనం" నుండి 'స్వామి వివేకానంద చికాగో ప్రసంగం' వరకు చాలా పుస్తకాలు చూశాను, కానీ సుమారు 40 నిమిషాల తర్వాత కూడా నేను నా పుస్తకాన్ని కనుగొనలేకపోయాను. మళ్ళీ ఆమె వైపు చూసాను. ఆమె కూడా నా వైపే ఆసక్తిగా చూస్తోంది. ఈ అమ్మాయికి ఏ పుస్తకం గురించీ తెలియదని, అంత గొప్ప 'తత్వ బోధ' గురించీ ఏమి తెలుస్తుందిలే అని నా మనసు పదే పదే చెబుతూనే ఉంది, అయినా నేను ఆమెను అడగాలని నిర్ణయించుకునే లోపల, ఆ అమ్మాయి నన్ను తమిళంలో "సార్, నేను మీకు ఏదైనా సహాయం చేయగలనా?", అని అడిగింది. "ఆ..., నేను తత్వ-బోధకు సంబంధించిన పుస్తకం కోసం చూస్తున్నాను?" అని నేను బదులిచ్చాను. ఆ అమ్మాయి, "సంస్కృతంలోనా లేదా ఇంగ్లీషులోనా?", అని అడిగింది. " ఓహో ... తత్వ-బోధ గురించి ఈ అమ్మాయికి తెలుసే !' అని అనుకున్నాను.

"సార్, సంస్కృతం కావాలా లేదా ఇంగ్లీషు కావాలా? చిన్మయ మిషన్, ఇందు ప్రకాశన్, రామకృష్ణ మఠం .... ఎవరు ప్రచురించిన పుస్తకం కావాలి?" అని మళ్ళీ అడిగింది.

"అవన్నీ నాకు తెలియదు. ఏ ప్రచురణ బావుంటుందో, ఏది చదవాలో నువ్వే చెప్పు" అన్నాను.


"మీరు తమిళం చదువుతారా సార్?" అని అడిగింది.

"అవును.. నేను తమిళుడిని", అన్నాను. "అయితే సార్, మీరు దీన్ని తీసుకోండి" అంటూ, నేను ముప్పై నిమిషాల పాటు ఎక్కడైతే వెతికానో ఆ ప్రదేశం దగ్గరికి పరిగెత్తి, అక్కడ ముందు ఉంచిన కొన్ని పుస్తకాలను తీసేసి, వెనుక నుండి తమిళంలో వ్రాసి ఉన్న ఒక పుస్తకాన్ని తీసి ఇచ్చింది. "ఇది ఎన్. శివరామన్ తమిళ భాషలో వ్రాసిన, ఇందు ప్రకాశన్ యొక్క చాలా సులభంగా అర్థమయ్యే ఒక అద్భుతమైన పుస్తకం. దీని లోపలే సంస్కృత వచనం కూడా ఉంది."




అప్పుడు నాలో నేను ఇలా అనుకున్నాను,' భగవంతుడా! ఈ అమ్మాయి ఎంత ప్రతిభావంతురాలు, కానీ నేను ఆమెను చాలా తక్కువగా అంచనా వేసాను. కేవలం విదేశాలలో నివసించానన్న అహంకారం వల్లనో, లేక కేవలం ఒక చిన్న పల్లెటూరిలో చదువుకున్న ఒక చిన్న అమ్మాయి, పేదరికం వల్ల ఈ ఉద్యోగానికి చేస్తున్నదన్న చిన్నచూపుతో, తత్వ బోధ గురించి ఈమెకు ఏమీ తెలియదని భావించాను. నేను నా వైఖరిని మార్చుకోవాలని నిర్ణయించుకున్నాను. ఈ అద్భుతమైన అమ్మాయి ముందు ఈ క్షణంలో పూర్తి అయోమయ స్థితిలో ఉన్నానని గ్రహించి, చాలా వినయంగా నన్ను నేను సమర్పించుకున్నాను. సీనియర్ జర్నలిస్టు, కలైవాణి మధ్య హృదయాన్ని హత్తుకునే విధంగా జరిగిన ఆ సంభాషణను, ఈ కథ రెండవ భాగంలో రేపు చదువుదాం. హృదయం ఎల్లప్పుడూ సత్యమే మాట్లాడుతుంది, సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తుంది, కానీ దురాశ, అహం మనల్ని తప్పుదారి పట్టిస్తాయి.

**దాజీజి**
**సేకరణ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి..**
**సివిఆర్ శ్రీరామచంద్ర మిషన్ కడప.**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**






| Date | Day | Time | Program |
|---|---|---|---|
| 24-Jul-25 | Thursday | Full-day program at the Ashram | |
| | | 6:30 AM to 7:30AM | Satsang - Live cast from Kanha |
| | | 7.30 AM to 9.00 AM | Breakfast |
| | | 9:30 AM to 11.30 AM | "Swararpana" - Musical Program by E.K Ray, Chiranthan Rao, Devika Namboodri. |
| | | 12:00 PM | Satsang (exclusively for BSK) |
| | | 1:00 PM to 2:30 PM | Lunch |
| | | 2.30 PM to 4.00 PM | "A Trip down the Memory Lane" by Sr Roopa Pramod and Sr Swati Shenoy |
| | | 4.00 PM to 4.30 PM | Tea break / Hi-Tea |
| | | 4.30 PM onwards | Live cast from Kanha (Musical Concert by Padma Vibhushan Pandit Shri Hari Prasad Chaurasia ji and his team.) |
| | | 6.30 PM to 7.30 PM | Satsang - Live cast from Kanha |
| | | 7.30 PM | Dinner |











# స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్...



**అనంతపురం పెన్ పవర్ జూలై 24 :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం,ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్,ఆర్టీజిఎస్ లెన్స్ పై సూచనలు, రాష్ట్రంలో నగర గ్యాస్ పంపిణీకి సంబంధించిన సమస్యలు,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,తదితరులు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఆశోక్ కుమార్, మైన్స్ డిడి ఆదినారాయణ,హౌసింగ్ పీడి శైలజ,జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య,డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్‌లను ఏర్పాటు చేస్తాం..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, పెన్ పవర్ జూలై 24 : రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్ (మోడల్ కిచెన్)లను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలలో జరుగుతున్న సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ కిచెన్ హాల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణ పనులను పరిశీలించి సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వాహణ ఎలా సాగుతోందని అడుగుతూ.. ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ నిర్మాణ పనులపై పలు సూచనలు ఇచ్చారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాలు నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్న మెటీరియల్, పరిసరాలను క్షున్నంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లాలో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాళ్లను.. జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే.. జిల్లా కేంద్రంలోని కదా మున్సిపల్ మెయిన్స్ హైస్కూలులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ మోడల్ కిచెన్ ద్వారా నగర పరిధిలోని పలు పాఠశాలలకు సరైన సమయమికోడొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం సరఫరా చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్టీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, హౌసింగ్ పీడి రాజరత్నం, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, డీఈవో శంశుద్దిన్, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యుఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంఇఓ, ఆయా పాఠశాలల హెచ్ఎం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ పి.ఫోర్ ఫౌండేషన్ సమీక్షలో పాల్గొన్న కలెక్టర్





**తిరుపతి పెన్ పవర్ జూలై 24 :** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం స్వర్ణ ఆంధ్ర పీ4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, ఆర్టీజిఎస్ లెన్స్ పై సూచనలు, రాష్ట్రంలో నగర గ్యాస్ పంపిణీకి సంబంధించిన సమస్యలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో తిరుపతి జిల్లా కలెక్టర్ బంగ్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



**తిరుపతి /పెన్ పవర్/జూలై 24 :** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం నారాయణవనం మండల కేంద్రంలోని పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణవనం వైద్యాధికారులు డాక్టర్ ఎం.దర్షిత్ రాజు, డాక్టర్ బి.రాగసుధ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య భాను, సిహెచ్ఓ హరినాథ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీవల్లి, సూపర్వైజర్లు యశోదరమ్మ, వరలక్ష్మీ, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఆర్ ఎస్ కె సిబ్బంది ట్రైనింగ్



**త్రిపురాంతకం పెన్ పవర్ జూలై 24**

త్రిపురాంతకం మండలంలోని ఆర్ ఎస్ కె సిబ్బంది ట్రైనింగ్ లో త్రిపురాంతకం మరియు దోర్నాల మండలం ఆర్ ఎస్ కె సిబ్బంది కి ప్రకృతి వ్యవసాయం పైన మూడు రోజుల ట్రైనింగ్ లో భాగంగా ఈరోజు మొదటి రోజు ట్రైనింగ్ ప్రారంభమైనది. ట్రైనింగ్ మొదటగా ప్రార్ధన గీతంతో మొదలు చేసుకుని మొదటగా ఆర్ ఎస్ కె సిబ్బందితో ప్రకృతి వ్యవసాయం ఎగ్జామ్ నిర్వహించి వారికి ప్రకృతి వ్యవసాయం పైన ఎంత అవగాహన అనేది తెలుసుకోవడం జరిగింది. ఏ డి ఏ,వెంకటరమణ ప్రకృతి వ్యవసాయంలో ప్రాముఖ్యమైనది పి.ఎం.డి.ఎస్ వేయడం వలన భూమి అనేది ఎన్నో పోషకాలతో సారవంతమై ఒక మొక్క కిరణ జన్య సంయోజక క్రియ ద్వారా మొక్క అనేది 40% కాండం తీసుకుంటుంది 30% వేర్లు తీసుకుంటాయి మిగిలిన 30% అనేది వేర్ల ద్వారా భూమిలోకి పోషకాలను విసర్జిస్తాయనీ తద్వారా భూమిలో పోషకాలు ఉత్పత్తి అవుతాయి. సైన్స్ పరంగా కూడా స్పష్టంగా తెలియపరిచారు. ప్రధాన పంట చుట్టూ వేసేటువంటి బోర్డర్ క్రాప్స్ గురించి ఎర్ర పంటల గురించి చెప్పడం జరిగింది. పీఎండ్స్ వేయడం వలన భూమిలో సారువంతం పెరిగి ఎరువులు,పురుగుల మందులు వాడకం తగ్గుతాయి అదేవిధంగా పంటలో మిత్ర పురుగులు పెరిగి శత్రువు పురుల శాతం తగ్గుతాయి వీటివల్ల పంటకి మంచి లాభాలు వస్తాయి. సార్వత్రిక సూత్రాలలో ఉన్న 365 రోజులు పంటలు వేస్తూ పంట వై విద్యత ప్రతి సూత్రం గురించి చెప్పడం జరిగింది. ప్రతి వి ఏ ఏ పరిధిలో రైతులతో వేపించాలి అదేవిధంగా కూడా వేయాలి అన్ని చెప్పడం జరిగింది. ఎం టి. మద్దయ్యా ప్రకృతి వ్యవసాయాన్ని మహిళా సంఘాల ద్వారా ఎలా తీసుకెల్లె విధానం గురించి వివరించడం జరిగింది. ఇలా వెళ్ళడం వలన ప్రకృతి వ్యవసాయం గురించి రైతులందరికీ తొందరగా చేరడం జరుగుతుంది. డి. అనదురావు గ్రామ సంఘాలలో ఉన్న సప్త సూత్రాలు గురించి చెప్పడం జరిగింది. వై పి. కె. బ్రహ్మయ్య ప్రకృతి వ్యవసాయంలో ఉన్నటువంటి సైన్స్ గురించి చెప్పడం జరిగింది, సైన్స్ బిహాండ్ నేచురల్ ఫామింగ్ వాటి యొక్క అవగాహన తెలపడం జరిగింది. అలవల వెంకట్ రెడ్డి తన పొలంలో వేసినటువంటి ఏటీఎం కూరగాయల మోడల్ గురించి అదేవిధంగా వారి పొలములో వేసినటువంటి ఏ గ్రేడ్ మోడల్ గురించి వారి మాటలలో వారి అనుభవాలను అందరికీ చెప్పడం జరిగింది. ట్రైనింగ్కి హాజరైన వారు ఏ డి ఏ. వెంకట రమణ ఏవో, బి. సంగమేశ్వర్ రెడ్డి ఏవో.జవహర్ నాయక్,దోర్నాల వై పి ,బ్రహ్మయ్య ఎం టి,మద్ధయ్య సిబ్బంది, ఆర్ ఎస్ కె సిబ్బంది.

## మహిళల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు వివోఏలు ప్రణాళిక రచించాలి







**అర్ధవీడు, పెన్ పవర్, జూలై 24**

మహిళల జీవనోపాదులను మెరుగుపరిచేందుకు వివోఏలు విపిఆర్ పి యాప్ ద్వారా ప్రణాళికను సిద్ధం చేయాలని ఏపిఎం రమేష్ అన్నారు. గురువారం మండలం కేంద్రమైన అర్ధవీడు మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు మండలంలోని వివోఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపిఆర్ పి యాప్ ద్వారా డ్వాక్రా సంఘంలోని సభ్యులు అర్హతలు హక్కుల ప్రణాళిక, జీవనోపాదుల ప్రణాళిక, ప్రభుత్వ ఆస్తులు , సేవలు, మరియు వనరుల అభివృద్ధి ప్రణాళిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక వంటి వాటిని నమోదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రంగనాయకులు సీసీలు, విపిఆర్ పి యాప్ గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనిధి మేనేజర్ ఎం రాజేశ్వరి మాట్లాడుతూ అర్ధవీడు మండలానికి నాలుగు కోట్ల 23 లక్షల రూపాయలు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విఓఎలు టార్గెట్ ను పూర్తి చేయాలని కోరారు. సభ్యులకు మాత్రమే శ్రీ నిధి ఇవ్వాలని , ఒకరి బదులు మరొక్కరికి శ్రీనిధి చేయవద్దని కోరారు. శ్రీనిధి రికవరీ ప్రతినెల కచ్చితంగా కట్టాలని కోరారు. ఓడి రాకుండా చూడాలని విఓఎలను కోరారు. ఈ కార్యక్రమంలో సిసిలు శారద, గురువయ్య, రంగయ్య, మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# సేవలతో ప్రజలకు మరింత చేరువ కావాలి

### గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి

### జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ చేసిన ఐ.జి












**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 2**

పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని తద్వారా సేవలతో ప్రజలకు మరింత చేరువ కావాలని గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల్లో వార్షిక తనిఖీలను గుంటూరు రేంజ్ ఐ.జి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి గురువారం నిర్వహించారు. ఈ వార్షిక తనిఖీలలో గుంటూరు రేంజ్ ఐజి జిల్లా పోలీస్ కార్యాలయంలో సందర్శించి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లు, వివిధ రకాల విధులు నిర్వహించే కార్యాలయ అధికారులు, సిబ్బంది వారి వారి విధులు గురించి అడిగి తెలుసుకున్నారు. వారు నిర్వహించే రికార్డులు, పోలీసు సిబ్బంది అర్జీలు, ఉన్నతాధికారులుతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు, రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి వచ్చిన స్టోర్ ఆర్టికల్స్ వివరాలు మొదలైన వాటిని ఐజీ క్షుణ్ణంగా పరిశీలించి, ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా రికార్డులన్నీ అప్డేట్ గా ఉంచుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు అధికారుల, సిబ్బంది సంక్షేమం, విధి నిర్వహణకు అవసరమైన అంశాలపై సకాలంలో స్పందించేలా సిద్ధంగా ఉండాలని, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్కి, వారి సిబ్బందికి సూచనలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధి, పోలీసు సిబ్బంది సంక్షేమం, కార్యాలయాల పనితీరు తదితర అంశాలను జిల్లా ఎస్పీ ఐజీ కి వివరించారు. అదే విధంగా, జిల్లా నేర రికార్డు బ్యూరో (డీసీఆర్బీ)లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని వారి విధుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విభాగంలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియజేశారు. పోలీస్ శాఖలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇక పోలీసు సిబ్బంది కూడా కొత్త సాంకేతికత పై అవగాహన కలిగి ఉండేలా నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, డిజిటలైజేషన్ ద్వారా పారదర్శకత, సమర్థత పెరిగి ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. సిబ్బంది పిల్లల విద్య, ఉద్యోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, ఏదైనా వ్యక్తిగత లేదా విధి సంబంధిత సమస్యలు ఉంటే తెలియచేయాలన్నారు. పోలీసు శాఖ పనితీరు సంతృప్తికరంగా ఉందని ఐజి పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో గుంటూరు రేంజ్ ఐ.జి తో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరావు, ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణ కుమార్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, సీఐలు విజయకృష్ణ, నాగరాజు, యం. శ్రీనివాసరావు, శ్రీకాంత్ బాబు, సుధాకర్, జగదీష్, షమీముల్లా, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి, పోలీస్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల పట్ల ప్రజలు సంతృప్తి చెందాలి

### – రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 24**

ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యకాదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, పీ4 కార్యక్రమం అమలు, డాక్యుమెంట్స్ అప్ లోడ్, ప్రాజెక్ట్స్ భూ సేకరణ తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక పంపిణీ, పేదలకు గృహ నిర్మాణం, విద్యుత్ సరఫరా, తదితర సేవలలో ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరించి ఆయా సేవల పట్ల ప్రజలు సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యుత్ పంపిణీలో లో ఓల్టేజ్ వంటి ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని, ఉచిత ఇసుక పంపిణీ విధానంలో ప్రజలు ఇబ్బంది కలగని రీతిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గృహ నిర్మాణంలో వారి సమస్యలు తెలుసుకుని, నిర్మాణ సామాగ్రి, సాంకేతిక సహకారం అందించేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు చూడాలన్నారు. ఆగష్టు, 15 వ తేదీ లోపు రాష్ట్రంలో 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకుల తో అనుసంధానం చేసి, బంగారు కుటుంబాలు అభివృద్ధి దిశగా పయనించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాల అభివృద్ధికి అవసరమైన 'నీడ్స్ అసెస్మెంట్ సర్వే' నిర్వహించి, వాటిని మార్గదర్సకులకు తెలియజేసి,బంగారు కుటుంబాలను మార్గదర్శిలతో అనుసందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల గుర్తింపు అనుసంధానంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేస్తామని సిఎస్ కు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, డి ఎస్ ఓ పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ బకాయిలపై ప్రత్యేక దృష్టి -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జులై 24**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులు ఈ నెల 31వ తేదీలోపు డిస్ప్లే ఫీజు బకాయిలు మొత్తం చెల్లించాలని, చెల్లించని వారి బోర్డ్ లను ఆగస్ట్ 1వ తేదీ నుండి తొలగిస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులతో ఫీజుల బకాయిలపై ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత ఏజన్సీల వారీగా డిమాండ్, బకాయిల వివరాలు అడిగి తెలుసుకొని, మాట్లాడుతూ ప్రకటనల బోర్డ్స్ ఏజన్సీల నిర్వహకులు ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంతోపాటు గతంలోని బకాయిలు మొత్తం ఈ నెలాఖరులోపు చెల్లించాలన్నారు. వార్డ్ సచివాలయాల వారీగా ఫీజులు చెల్లించిన, చెల్లించని వారి వివరాలతో ఈ నెల 31 సాయంత్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించామన్నారు. నివేదిక మేరకు బకాయిలు చెల్లించని బోర్డ్ లను సమూలంగా తొలగిస్తామన్నారు. అలాగే సదరు బకాయిల వసూళ్లకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ఆగస్ట్ 1 నుండి అనధికార లేదా బకాయిలు ఉన్న సంస్థల ప్రకటనల బోర్డ్ లు, హోర్డింగ్స్ ఉండడానికి వీలు లేదని, పట్టణ ప్రణాళిక అధికారులు మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, మీడియా డివైజ్ డిస్ప్లే బోర్డ్స్ నిర్వహకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధిపై ప్రణాళికను రచించండి

### పీ -4 బంగారు కుటుంబాలపై విఓఎల సమావేశంలో ఎంపిడిఓ వీరరాజు


**అర్ధవీడు, పెన్ పవర్ , జులై 24**

పేదల అభివృద్ధిపై ప్రణాళికను రచించాలని వీరరాజు అన్నారు. గురువారం మండల కేంద్రమైన అర్ధవీడు మండల సమైక్య కార్యాలయం నందు వివోఎల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి 4 బంగారు కుటుంబాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. సమాజంలో అట్టడుగున వున్న పేదరిక కుటుంబాలను వివిధ రూపాలలో సహాయం అందించుటకు దత్తత తీసుకొని వారి జీవితాలలో వెలుగులు నింపాలని తెలిపారు. గ్రామాల్లో పేదరికం తగ్గిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకంపై గ్రామ ప్రజలకు, డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమేష్ , సీసీలు శారద, గురువయ్య , రంగయ్య , క్లస్టర్ కో ఆర్డినేటర్ రంగనాయకులు, శ్రీనిధి మేనేజర్ రాజేశ్వరి, మండలంలోని వివోఏలు తదితరులు పాల్గొన్నారు.





# బాత్ రూమ్ లో స్పై కెమెరా... భార్యకు భర్త వేధింపులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** నిండు నూరేళ్లు కష్ట సుఖాలలో ఒకరికి ఒకరు తోడుంటూ పిల్లా పాపలతో, సుఖసంతోషాలతో కలిసి ఉండాల్సిన దంపతులకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వస్తోన్న విషయాలు తీవ్ర కలకలం రేపుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... గత కొన్ని రోజులుగా వరుసగా హత్యాయత్నాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి సంబంధించి రోజుకో రకం ఘటన తెరపైకి వస్తోంది.

ఫలితంగా వారిలో ఒకరు కాలగర్భంలో కలిస్పోతుంటే.. మిగిలిన వారు కటకటాల పాలవుతున్నారు. ఫైనల్ గా వారికి పుట్టిన పిల్లలు అన్నీ ఉండి అనాథలవుతున్నారు. ఈ విధంగా... కొంతమంది జీవితాల్లో భాగస్వాములే మిలిటెంట్లుగా మారుతున్న పరిస్థితి! ఈ సమయంలో మహారాష్ట్రలో భార్య కోసం బాత్ రూమ్ లో స్పై కెమెరా పెట్టి, బ్లాక్ మెయిల్ చేస్తోన్నారనే భర్త వ్యవహారం తెరపైకి వచ్చింది!

అవును... తన భర్త తన వ్యక్తిగత క్షణాలను రహస్యంగా రికార్డ్ చేయడానికి బెడ్ రూమ్, బాత్ రూమ్ లో స్పై కెమెరాలను ఏర్పాటు చేశాడని మహారాష్ట్ర ప్రభుత్వ అధికారిణి ఒకరు ఆరోపించారు. ఆ వీడియోలతో తనను కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధించాడని ఆరోపించారు. ఈ మేరకు అంబేగావ్ పోలీస్ స్టేషన్ లో ఆమె తన భర్తపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా... ప్రభుత్వ ఉద్యోగి అయిన తన భర్త కారు లోన్ ఈఎంఐ లు చెల్లించడానికి తన తల్లిదండ్రుల నుండి రూ. 1.5 లక్షలు డిమాండ్ చేశాడని అతని భార్య ఆరోపించారు. దీనికి తాను నిరాకరించడంతో.. దాడి చేసి, తన డిమాండ్లను నెరవేర్చకపోతే ఆ సన్నిహిత దృశ్యాలను వైరల్ చేస్తానని బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో... ఆమె భర్త, అతని తల్లి, ముగ్గురు సోదరీమణులు, వారిలో ఇద్దరి భర్తలపై భార్తీయ న్యాయ సంహిత (బీ.ఎన్.ఎస్) సెక్షన్ 85, 115(2) కింద పోలీసులు కేసు నమోదు చేశారు! దీనిపై స్పందించిన పోలీసులు.. ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోందని అన్నారు.

# అచ్చెన్న... కోరి చెడగొట్టుకుంటున్నారా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం కింజరాపు కుటుంబాన్ని ఎంతగానో గౌరవిస్తుంది. దానికి కారణం దివంగత నాయకుడు కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు. ఆయన చంద్రబాబు సమకాలీనుడు. బాబుతో అత్యంత స్నేహం నెరిపిన వారు. కష్టంలో అండగా ఉన్న వారు. ఆయన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలు అయ్యారు. ఇక ఆయన ఎంపీగా ఢిల్లీకి వెళ్ళినపుడే తమ్ముడు అచ్చెన్నాయుడుని అసెంబ్లీకి వచ్చేలా చూసుకున్నారు. దానికి చంద్రబాబు కూడా ఓకే చెప్పారు. అలా 1996లో మొదలైన అచ్చెన్న రాజకీయ జీవితం మూడు దశాబ్దాలు దాటుతోంది. ఆయనకు చంద్రబాబు ఎంతగానో ప్రోత్సాహం ఇస్తూ వస్తున్నారు 2014లో టీడీపీ ప్రభుత్వం రాగానే అయిదేళ్ళ పాటు మంత్రిగా చేశారు. 2019 తరువాత పార్టీ ఓడితే ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ గా చేసి హోదాను కల్పించారు 2024లో పార్టీ మళ్ళీ పవర్ లోకి రాగానే కీలకమైన వ్యవసాయ శాఖ ఇచ్చి ఆయన హోదా ఏమిటో చెప్పారు. ఇక అచ్చెన్న కుటుంబం నుంచి రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఆయన అన్న అల్లుడు రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యేగా ఉన్నరు. ఇలా ఒకే కుటుంబంలో మూడు పదవులు ఇవ్వడమే కాదు కేంద్రంలో రాష్ట్రంలో మంత్రులుగా చేశారు.

అలాంటపుడు అచ్చెన్నాయుడు ఎంత బాధ్యతగా ఉండాలన్నదే పార్టీలో చర్చగా ఉంది. తాజాగా ఆయన విజయనగరం జిల్లా కొత్తవలసలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడుతూ ఆడబిడ్డలకు నెలకు 1500 పథకం ఇవ్వాలీ అంటే ఏపీని అమ్మేసుకోవాల్సిందే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం అంత ఖర్చు అవుతుందని అమలు చేయలేమని అన్నట్లుగా సంకేతాలు ఇచ్చేశారు.

ఇది వైసీపీకి అంది వచ్చిన అస్త్రంగా మారింది అని అంటున్నారు. నిజానికి కూటమి పెద్దలు ఎవరూ ఇలాంటి ప్రకటనలు ఇవ్వడం లేదు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెబుతున్నారు. తాము చేసిన పనుల గురించి జనాలకు చెప్పమని పంపిస్తే చేయని వాటి గురించి మాట్లాడడం అందులోనూ వ్యతిరేకత వచ్చేలా వ్యాఖ్యలు చేయడమేంటి అని టీడీపీ అధినాయకత్వం మండిపడుతోందిట.

అచ్చెన్న చేసిన వ్యాఖ్యలతో వైసీపీ సోషల్ మీడియా ఫుల్ యాక్టివ్ అయి ఆడబిడ్డలకు మోసం చేశారు అని వెల్లువలా పోస్టింగులు పెడుతోంది. దీంతో కూటమికి ఇది తలనొప్పిగా మారింది. దాంతో అచ్చెన్న తీరు మీద అయితే పెద్దలు మంటగా ఉన్నారు అని ప్రచారం సాగుతోంది. బాధ్యత గలిగిన వారు సహనంతో ఉండాలని అనవసరమైన వ్యాఖ్యలు ఎందుకు అన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఇక వ్యవసాయ మంత్రిగా అచ్చెన్న పనితీరు పట్ల కూడా అసంతృప్తి ఉందని అంటున్నారు. జగన్ వరస బెట్టి రైతులనే పరామర్శిస్తూ వస్తున్నారు. జగన్ విమర్శలకు సరైన కౌంటర్లు కూడా ఇవ్వలేకపోతున్నారు అని అచ్చెన్న మీద ఇప్పటికే అసంతృప్తి ఉందిట. దానికి తోడు అన్నట్లుగా ఆయన తన వ్యాఖ్యలతో ఇబ్బందులు కోరి తెచ్చుకున్నారు అని అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో చూస్తే ఎంతో మంది ఆశావహులు ఉండగా ఒకే కుటుంబానికి ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి కేంద్ర రాష్ట్ర మంత్రి పదవులు ఇచ్చారు అన్నది తమ్ముళ్ల అసంతృప్తిగా ఉంది. దీంతో ఇపుడు అచ్చెన్న విషయంలో ఏమైనా ఆలోచిస్తే కనుక కాళింగ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇచ్చి ఆయనను పార్టీ పదవిలో నియమించినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. మొత్తానిని నోరా పదవికి చేటే అని అచ్చెన్న తొందరలోనే నిరూపించబోతున్నారా అంటే వెయిట్ అండ్ సీ.

# 198 మందితో విమానం సిద్ధం... తాగి దొరికేసిన మహిళా పైలెట్!




**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా రోడ్లపై టూ వీలర్ పైనో, ఫోర్ వీలర్ లోనో వెళ్తున్నప్పుడు పోలీసులు డ్రంక్ %ఏ% డ్రైవ్ టెస్ట్ చేయడం నిత్యం చూస్తూనే ఉంటారు! దొరికిన వారికి ఫైన్ వేయడం, కౌన్సిలింగ్, మరికొంతమందికి కొన్ని రోజుల జైలు మొదలైన పనిష్మెంట్స్ ఉంటాయి! ఈ క్రమంలో తాజాగా ఫ్లైట్ ఎక్కే ముందు ఓ మహిళా పైలెట్ తాగి పట్టుబడిన ఘటన తెరపైకి వచ్చింది.దఅవును... స్వీడన్ రాజధాని స్టాక్ హోమ్ నుంచి న్యూయార్క్ కు డెల్టా విమానాన్ని నడిపే ముందు ఆల్కహాల్ పరీక్షలో ఓ మహిళా అమెరికన్ పైలెట్ దొరికేసింది! దీంతో... స్టాక్ హోమ్ విమానాశ్రయంలో ఆ మహిళా పైలట్ ను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ఆ విమానాన్ని రద్దు చేయడంతో పాటు.. డెల్టా విమానయాన సంస్థకు భారీ జరిమానా విధించారు. దీంతో ఈ విషయం వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. జూలై 23, 2025న స్టాక్ హోమ్ నుండి న్యూయార్క్ కు విమానం ప్రయాణించాల్సి ఉంది. ఈ విమానం కోసం 198 మంది ప్రయాణికులు సిద్ధంగా ఉన్నారు. ఈ సమయంలో... డెల్టా ఎయిర్ లైన్స్ పైలట్ ఆల్కహాల్ బ్రీత్ అనలైజర్ పరీక్షలో విఫలమయ్యారు. అధికారులు వెంటనే ఆ అమెరికన్ మహిళను అరెస్టు చేశారు.. విమానాన్ని రద్దు చేశారు. ఇదే సమయంలో... మొత్తం 198 మంది ప్రయాణికుల్లో ఒక్కొక్కరికి %వి%705 పరిహారం ఇవ్వాలని సూచించింది. దీంతో... మొత్తం 1,40,000 డాలర్లు ప్రయాణికులకు ప్రత్యక్ష చెల్లింపులు జరిగాయి. ఈ చెల్లింపులు కాకుండా... తదుపరి విమానం షెడ్యూల్ అయ్యే వరకూ వసతి, భోజనం కోసం అదనపు ఖర్చులు చెల్లించాలని సూచించింది! కాగా... యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ (ఈఏఎస్ఏ) నిబంధన 2018/1042 ప్రకారం... యూరోపియన్ యూనియన్ విమానాశ్రయాల నుండి పనిచేస్తున్న అందరు పైలట్లు, సిబ్బందికి ఇటువంటి తనిఖీలను తప్పనిసరి. ఇదే సమయంలో.. యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్.. పైలట్లు విమానాలు నడిపే ముందు కనీసం 8 గంటలు మద్యం సేవించకుండా ఉండాలని నిర్దేశిస్తుంది. కాగా... ఈ ఏడాది ప్రారంభంలో.. ఇద్దరు డెల్టా విమాన సహాయకులను నెథర్లాండ్ రాజధాని ఆమ్ స్టర్ డ్యామ్ లో విమానం బయలుదేరే ముందు అరెస్టు చేశారు. వీరిద్దరూ అమెరికాలో మద్యం సేవించినట్లు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు! 2019లో స్కాట్లాండ్ లోని గ్లాస్గోలో యునైటెడ్ పైలట్లు తాగి ఉన్నట్లు గుర్తించబడిన తర్వాత జైలు పాలయ్యారు.

# ఒక వేలు అటు.. నాలుగు వేళ్లు ఇటు.. తమ్ముళ్లతో తల నొప్పులు ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం చంద్రబాబుకు.. సొంత పార్టీ నాయకులతోనే తలనొప్పులు వస్తున్న విషయం తెలిసిందే. అధికారంలోకి రాకముందు.. సైలెంట్‌గా ఉండే నాయకులు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. మాత్రం తమ విశ్వరూపం చూపిస్తున్నారు. దీంతో చంద్రబాబుకు ఇబ్బందికర పరిణామాలు ఎదురవుతున్నాయి. వైసీపీ నాయకులు అరాచకాలు చేస్తున్నారని.. ప్రజలను బెదిరించారని.. అక్రమాలకు పాల్పడ్డారని.. ప్రభుత్వం పదే పదే చెబుతోంది. దీనికి సంబంధించి.. కొందరిపై కేసులు కూడా నమోదు చేస్తోంది. ఇక, నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని.. సోషల్ మీడియాలోనూ.. దుష్ప్రచారం చేస్తున్నారని పార్టీ నాయకులు.. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు. వారికి దిశానిర్దేశం కూడా చేస్తున్నారు. అయితే.. వైసీపీ వైపు ఒక వేలు చూపిస్తుంటే.. సొంత పార్టీ నాయకుల వైపు నాలుగు వేళ్లు కనిపిస్తున్నాయి. వారు చేస్తున్న వ్యాఖ్యలు.. అధికారులు.. సహా ప్రత్యర్థులపై వారి దూకుడు వంటివి వివాదాస్పదంగా మారాయి. మహిళలను వైసీపీ కించపరిచింది అని ప్రచారం చేసేలోగా.. టీడీపీ ఎమ్మెల్యే ఒకరు వైసీపీ ఫైర్ బ్రాండ్ నాయకురాలిపై తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. దీంతో వైసీపీ పై వ్యతిరేక ప్రచారం చేయాలని అనుకుని కూడా వెనక్కి తగ్గారు. ఇక, వైసీపీ అధినేత జగన్‌కు పోలీసులు అంటే లెక్కలేదు.. వారిపై దూషణలు చేస్తున్నారని ప్రచారం చేయాలని అనుకున్న సమయంలో అన్నీ ఏర్పాట్లు చేసుకున్న సమయంలో అనంతపురానికి చెందిన సీనియర్ నేత ఒకరు ఏకంగా ఏఎస్పీని అరెయ్-ఒరేయ్ అంటూ దూషించారు. పోనీ.. అధికారులనైనా వదిలారా? అంటే అది కూడా లేదు. ఇక, వైసీపీ అక్రమాలు చేసిందని ప్రచారం చేస్తున్నారు.

కానీ.... మరోవైపు.. టీడీపీ నేతలు చేస్తున్న వాటిని అనుకూల మీడియానే వెలుగులోకి తీసుకువస్తోంది. దీంతో తమ్ముళ్ల నుంచి పెద్ద ఎత్తున చంద్రబాబుకు సెగ తగులుతోంది. వారు మారేలా కనిపించడం లేదు. పోనీ.. ఇప్పటికిప్పుడు వారిని మార్చుదామా? అంటే అది కూడా సాధ్యం కాదు. దీంతో చంద్రబాబు వేచి చూస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటి వరకు వేచి చూసి.. అప్పుడు మార్పులు చేస్తారా? అంటే.. చేయొచ్చు. కానీ.. అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత పెరిగితే.. ఇబ్బందులు వస్తాయి. సో.. దీనిని బట్టి.. చంద్రబాబు ఇప్పటికిప్పుడు నిర్ణయాలు తీసుకోవాలన్న చర్చ కూడా సాగుతోంది. మరి ఏం చేస్తారో చూడాలి.

# అమెరికా తర్వాత ఆంధ్రప్రదేశ్ లోనే.. కూటమి సర్కారు ప్రయత్నాలు ఫలిస్తున్నట్లే...




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐటీ అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయనే టాక్ వినిపిస్తోంది. విశాఖ కేంద్రంగా అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సిద్ధమవడం గేమ్ ఛేంజర్ గా చెబుతున్నారు. గూగుల్ నిర్ణయంతో అమెరికా వెలుపల ఆ సంస్థ రెండో అతిపెద్ద కార్యాలయానికి విశాఖ కేంద్రం కానుందని అంటున్నారు. విశాఖలో ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నామమాత్రపు ధరకే భూములు కేటాయిస్తామని గతంలోనే ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గత ఏడాది డిసెంబరులో ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత, ఐటీ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో అప్పట్లో గూగుల్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఏడు నెలల క్రితం ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభించిందని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మధురవాడ ఐటీ సెజ్ ప్రాంతంలో దాదాపు 500 ఎకరాలు గూగుల్ సంస్థకు కేటాయించారు. ఇందులో సుమారు 80 ఎకరాల్లో డేటా సెంటర్ ఏర్పాటు కానుందని అంటున్నారు. గూగుల్ కు ప్రపంచ వ్యాప్తంగా కార్యాలయాలు ఉండగా, విశాఖలో స్థాపించనున్న డేటా సెంటర్ అమెరికాలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయం తర్వాత అతిపెద్దదిగా చెబుతున్నారు. వేలాది ఉద్యోగాలతోపాటు ఏపీలో ఐటీ వృద్ధికి గూగుల్ కార్యాలయం ఏర్పాటు గేమ్ ఛేంజర్ గా ఉపయోగపడనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ కూడా ఏపీలో క్వాంటం కంప్యూటింగ్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టేందుకు రెడీ అయింది. దీంతో ప్రభుత్వం ఊహిస్తున్నట్లు మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. గూగుల్ ఒప్పందం విశాఖలో కార్యాలయం ఏర్పాటుకు

కాగ్నిజెంట్ కూడా ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇక మన దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ కూడా విశాఖ కేంద్రంగా సర్వీస్ సెంటర్ ఏర్పాటుకు ఓకే చెప్పింది. దీంతో గతంలో హైదరాబాద్ ను ప్రమోట్ చేసినట్లే విశాఖ కూడా ఐటీకి కేరాఫ్ అడ్రస్ గా మారనుందని చెబుతున్నారు.

# 'మైనర్' వయసులో రేలిప్ చేశాడు.. వృద్ధాప్యం లో 'శిక్ష'



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత న్యాయవ్యవస్థలో అరుదైన, ఆశ్చర్యకరమైన తీర్పు వెలువడింది. రాజస్థాన్‌లో 1988లో జరిగిన అత్యాచార కేసులో నేరం జరిగినప్పుడు మైనర్‌గా ఉన్న 53 ఏళ్ల నిందితుడికి జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం శిక్ష విధించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ తీర్పు న్యాయవర్గాల్లోనే కాకుండా ప్రజల మధ్య కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ సంఘటన 1988లో రాజస్థాన్‌లో చోటుచేసుకుంది. అప్పట్లో 11 ఏళ్ల బాలికపై ఒక మైనర్ బాలుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆనాటి విచారణలో ట్రయల్ కోర్టు నిందితుడికి మూడేళ్ల సాధారణ జైలు శిక్ష విధించగా, రాజస్థాన్ హైకోర్టు కూడా ఈ తీర్పును సమర్థించింది.

### సుప్రీంకోర్టులో అనూహ్య మలుపు

తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. నిందితుడి తరఫు న్యాయవాది, నేరం జరిగిన సమయంలో తన క్లయింట్ మైనర్ అని ధర్మాసనానికి తెలిపారు. ఈ అంశాన్ని అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ నేతృత్వంలోని ధర్మాసనం, నేరం జరిగిన సమయంలో నిందితుడి వయసు 18 ఏళ్ల లోపు ఉంటే బాల నేరస్థుడిగా పరిగణించాలని స్పష్టం చేస్తూ నిర్ణయం తీసుకుంది.

### ట్రయల్ కోర్టు తీర్పు రద్దు, జువెనైల్ బోర్డుకు అప్పగింత

సుప్రీంకోర్టు ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల శిక్షను రద్దు చేసి, నిందితుడిని జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద జువెనైల్ జస్టిస్ బోర్డుకు అప్పగించాలని ఆదేశించింది. ఇప్పుడు నిందితుడి వయసు 53 ఏళ్లు అయినప్పటికీ, నేరం చేసిన సమయంలో అతను మైనర్ కావడంతో ఈ చట్టం వర్తిస్తుందని కోర్టు స్పష్టం చేసింది.

### ఇకపై ఏం జరుగుతుంది?

జువెనైల్ బోర్డు నిందితుడిని ప్రత్యేక పరిశీలన కేంద్రంలో ఉంచే అవకాశముంది. సాధారణంగా మైనర్ నేరస్థులకు గరిష్ఠంగా మూడు సంవత్సరాల వరకు ఉల్లంఘనకు తగ్గ శిక్ష విధించవచ్చు. అయితే, ప్రస్తుతం వయోవృద్ధుడైన ఈ వ్యక్తిపై అదే చట్టం ఎలా ప్రయోగిస్తారు అనేదే ప్రధాన ప్రశ్నగా నిలుస్తోంది.

### న్యాయపరంగా ఇది ఉదాహరణ స్థాయి తీర్పు

ఈ తీర్పు భారత న్యాయవ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేరం జరిగిన సమయంలో వ్యక్తి వయసే ప్రధానమైన అంశమని ఇది స్పష్టంగా నిరూపించింది. చట్టాల అమలు విషయంలో కాలపరిమితి కంటే న్యాయ సూత్రాలు, నైతిక విలువలు ముఖ్యమన్న సందేశాన్ని ఈ తీర్పు ఇచ్చిందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ తీర్పు చట్టపరంగా చర్చకు తావిస్తూనే, సమాజంలో న్యాయం అనేది ఎంత నాజూకుగా, అయినప్పటికీ తూకంగా పనిచేస్తుందో మరోసారి గుర్తుచేసింది. ఇకపై ఇలాంటి కేసుల విచారణలో నేరం జరిగిన కాలం, నిందితుడి వయస్సు వంటి అంశాలు మరింత ప్రాముఖ్యం పొందే అవకాశం ఉంది. ఈ తీర్పు భవిష్యత్ కేసులలో ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి..
## నాలుగో టెస్టులో ప్లేయింగ్ 11 గమనించారా..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో టీమిండియా నాలుగో టెస్ట్ ఆడుతూ బిజీగా ఉంది. మాంచెస్టర్ వేదికగా ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో బుధవారం (జూలై 23) నాలుగో టెస్ట్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లో గిల్ సేన టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేస్తోంది. ఈ టెస్ట్ కోసం భారత జట్టు ప్లేయింగ్ లో మూడు మార్పులు చేసింది. ఫామ్‌లో లేని కరుణ్ నాయర్‌ను తప్పించి సాయి సుదర్శన్‌ను తీసుకుంది. ఇక గాయపడిన ఆకాశ్ దీప్, నితీశ్ రెడ్డి ప్లేస్‌ల్లో అన్షుల్ కాంబోజ్‌ను అరంగేట్రం చేయించడంతో పాటు శార్దూల్ ఠాకూర్‌కు ఛాన్స్ ఇచ్చింది. నాలుగో టెస్టులో మన జట్టు ప్లేయింగ్ 11 ను గమనిస్తే ఒక ఆసక్తికర విషయం తెలుస్తోంది. 93 ఏళ్ళ భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలిసారి టీమిండియా ఐదుగురు లెఫ్ట్ హ్యాండర్లతో బరిలోకి దిగడం విశేషం. 1932లో టీమిండియా తొలిసారి టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఇప్పటివరకు అత్యధికంగా నలుగురు లెఫ్ట్ హ్యాండర్ లతోనే మ్యాచ్ ఆడింది. అయితే ప్రస్తుతం జరుగుతున్న మాంచెస్టర్ టెస్టులో ఈ రికార్డ్ బ్రేక్ అయింది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉన్నారు. ఇప్పటివరకు భారత జట్టు ఆడిన 592 మ్యాచ్ లాడగా.. 5 గురు లెఫ్ట్ హ్యాండర్లతో బ్యాటింగ్ చేయడం ఇదే తొలిసారి కావడం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్ విషయానికి వస్తే రెండో రోజు టీమిండియా 5 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. క్రీజ్ లో శార్దూల్ ఠాకూర్ (35), వాషింగ్ టన్ సుందర్ (7) ఉన్నారు. 4 వికెట్ల నష్టానికి 264 పరుగులతో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన గిల్ సేన ప్రారంభంలోనే జడేజా వికెట్ కోల్పోయింది. ఆర్చర్ బౌలింగ్ లో జడేజా బ్యాట్ ఎడ్జ్ తీసుకోవడంతో స్లిప్ లో బ్రూక్ పట్టిన అద్భుతమైన క్యాచ్ కు పెవిలియన్ కు చేరాల్సి వచ్చింది. తొలి రోజు సాయి సుదర్శన్ (61), యశస్వి జైస్వాల్ (58) హాఫ్ సెంచరీలకు తోడు కేఎల్ రాహుల్ (46), రిషబ్ పంత్ (37 రిటైర్డ్‌హర్ట్) రాణించారు.

# ఇంగ్లండ్ తో 5 టీ20లు, 3 వన్డేలు ఆడనున్న టీమిండియా... షెడ్యూల్ ఇదిగో!

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య వచ్చే ఏడాది జరిగే పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ ల షెడ్యూల్ ను భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు నేడు ప్రకటించింది. ఈ పర్యటనలో భారత్ 5 టీ20లు, 3 వన్డే మ్యాచ్ లు ఆడనుంది. ఈ వైట్ బాల్ క్రికెట్ సిరీస్ ల షెడ్యూల్ ను బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకుంది. 2026 జులై 1 నుంచి ఈ పర్యటన షురూ అవుతుంది.

**టీ20 సిరీస్**

మొదటి టీ20– జులై 1 (డుర్హామ్)
రెండో టీ20– జులై 4 (మాంచెస్టర్)
మూడో టీ20– జులై 7 (నాటింగ్ హామ్)
నాలుగో టీ20– జులై 9 (బ్రిస్టల్)
ఐదో టీ20 (సౌతాంప్టన్)

**వన్డే సిరీస్**

మొదటి వన్డే– జులై 14 (బర్మింగ్ హామ్)
రెండో వన్డే– జులై 16 (కార్డిఫ్)
మూడో వన్డే– జులై 19 (లార్డ్స్)



# హార్ట్ టచింగ్ సీన్.. జట్టు కోసం పెయిన్ కిల్లర్స్‌తో బరిలోకి దిగిన పంత్



**హైదరాబాద్ పెన్ పవర్:** మాంచెస్టర్ టెస్టులో ఊహించని సంఘటన చోటు చేసుకుంది. టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కు తొలి రోజు కుడి కాలి వేలికి తీవ్ర గాయం కావడంతో ఆరు వారాల రెస్ట్ అవసరమని డాక్టర్లు సూచించిన సంగతి తెలిసిందే. దీంతో పంత్ సిరీస్ మొత్తానికి దూరమవుతాడనే ప్రచారం జరిగింది. తొలి రోజు నొప్పితో విల విల్లాడిన పంత్ బ్యాటింగ్ చేయడం అసాధ్యమనే అనుకున్నారు. అయితే జట్టు కోసం పంత్ డెడికేషన్ కు హ్యాట్సాఫ్ చెప్పాలిందే. టీమిండియా ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ చెబుతూ పంత్ రెండో రోజు బ్యాటింగ్ కు వచ్చాడు. రెండో రోజు ఆటలో భాగంగా శార్దూల్ ఠాకూర్ ఔట్ కావడంతో పంత్ 8 వ స్థానంలో బ్యాటింగ్ కొనసాగించాడు.జట్టు కోసం పెయిన్ కిల్లర్స్ తో బరిలోకి దిగడంతో స్టేడియంలో ఫ్యాన్స్ పంత్ ను చప్పట్లతో గౌరవించారు. బ్యాటింగ్ చేసిన పంత్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపట్టే అవకాశాలు లేవు. పంత్ స్థానంలో ధృవ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలు చేపడతారు. మూడో టెస్టులోనూ పంత్ చేతి వేలికి గాయం కావడంతో జురెల్ కీపింగ్ చేశాడు. 37 పరుగులతో బ్యాటింగ్ కు దిగిన పంత్.. ప్రస్తుతం 39 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో వర్షం పడడంతో అంపైర్లు లంచ్ బ్రేక్ ఇచ్చారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే రెండో రోజు రెండో రోజు లంచ్ సమయానికి టీమిండియా 6 వికెట్ల నష్టానికి 321 పరుగులు చేసింది. క్రీజ్ లో వాషింగ్ టన్ సుందర్ (20), పంత్ (39) ఉన్నారు. 4 వికెట్ల నష్టానికి 264 పరుగులతో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన గిల్ సేన ప్రారంభంలోనే జడేజా వికెట్ కోల్పోయింది. ఆర్చర్ బౌలింగ్ లో జడేజా బ్యాట్ ఎడ్జ్ తీసుకోవడంతో స్లిప్ లో బ్రూక్ పట్టిన అద్భుతమైన క్యాచ్ కు పెవిలియన్ కు చేరాల్సి వచ్చింది. ఈ సమయంలో సుందర్, ఠాకూర్ కలిసి 48 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును ఆదుకున్నారు.లంచ్ కు ముందు 41 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద శార్దూల్ ఔట్ కావడంతో టీమిండియా ఆరో వికెట్ కోల్పోయింది. తొలి రోజు సాయి సుదర్శన్ (61), యశస్వి జైస్వాల్ (58) హాఫ్ సెంచరీలకు తోడు కేఎల్ రాహుల్ (46), రిషబ్ పంత్ (37 రిటైర్డ్‌హర్ట్) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో స్టోక్స్ మూడు వికెట్లు పడగొట్టాడు. డాసన్, ఆర్చర్, వోక్స్ తలో వికెట్ తీసుకున్నారు.



మీనాక్షి చౌదరి ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన మరియు అందమైన రూపాన్ని పంచుకున్నారు

# దేవర 2 ఇంకెప్పుడు?.. ఆ 9 నెలల గ్యాప్ లో కానిచ్చేస్తారా?



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన ఇటీవల వార్ 2 సినిమా పూర్తి చేసుకున్నారు. హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ లీడ్ రోల్ లో నటించిన ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ క్రమంలో త్వరలోనే ఎన్టీఆర్ ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటారు. ఈ సినిమా రిలీజ్ తర్వాత తారక్ మళ్లీ ఫుల్ టైమ్ వర్క్ మోడ్ లోకి వెళ్లిపోతారు. ఆయన ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ షూటింగ్ లో పాల్గొంటారు.ఈ సినిమా 2026 జూన్లో విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అందుకే ఎన్టీఆర్ వరుస షెడ్యూళ్లలో ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేస్తారు. వచ్చే ఏడాది ప్రారంభంలోనే ఇది పూర్తి చేస్తారని అంటున్నారు. ఈ సినిమా తర్వాత త్రివిక్రమ్ ప్రాజెక్ట్ లైన్ లో ఉంది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించనున్న భారీ బడ్జెట్ పౌరాణిక సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యాయి. ఇది 2026 ద్వితీయార్థంలో ప్రారంభం కానుంది. ఇవే కాకుండా జైలర్ ఫేమ్ నెల్సన్ దిలీప్ తోనూ ఎన్టీఆర్ సినిమా చేయనున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రారంభమవుతుందో కచ్చితంగా తెలీదు. అయితే వీటితోపాటు ఆయన దేవర 2 కూడా చేయాల్సి ఉంది. గతేడాది దేవర తొలి పార్ట్ తో మంచి విజయం అందుకున్న ఎన్టీఆర్– కొరటాల శివ రెండో భాగాన్ని తెరకెక్కించాల్సి ఉంది.దేవర సీక్వెల్ ఖచ్చితంగా ఉంటుందని ఆ మధ్య ఎన్టీఆర్ ప్రకటించారు. ఈ సీక్వెల్ కోసం అటు కొరటాల శివ కూడా స్క్రిప్ట్‌ను పూర్తి చేసి ఎన్టీఆర్ కోసం ఎదురు చూస్తున్నారు. కానీ ఇది ఎప్పుడు ప్రారంభమవుతుందో ఖచ్చితంగా చెప్పలేని పరిస్థితి ఉంది. వరుస ప్రాజెక్టులు లైన్ లో ఉండటంతో కొరటాల శివకు ఎన్టీఆర్ ఎప్పుడు డేట్స్ ఇస్తారో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అయితే త్రివిక్రమ్ సినిమా ఆలస్యం అయితే, దేవర 2 సినిమా షూటింగ్ పూర్తి చేయడానికి ఎన్టీఆర్ కు వచ్చే ఏడాది తగినంత సమయం ఉంటుంది. ఇప్పుడు త్రివిక్రమ్– వెంకటేష్ తో ఫ్యామిలీ ఎంటర్టైనర్ తెరకెక్కించనున్నారు. ఈ సినిమాను త్వరగా పూర్చి చేసి 2026 వేసవిలో విడుదలకు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దీని తర్వాత, త్రివిక్రమ్ – ఎన్టీఆర్ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులపై దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ మధ్యలో దేవర 2 సినిమా కోసం తారక్ కు దాదాపు తొమ్మిది నెలల సమయం లభిస్తుంది. ఈ గ్యాప్ లో దేవర 2 కంప్లీట్ చేయాలని సన్నాహాలు చేస్తున్నారని ఇన్ సైడ్ టాక్ వినిపిస్తోంది.



ఇషితా రాజ్ తాజా బ్లాక్ డ్రెస్ ఫోటోషూట్‌లో తలపడింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com